
రెండవరోజు కలెక్టర్ల సదస్సులో మంత్రి రాంప్రసాదరెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 13 డిసెంబర్ 2024


## వర్షంలోనూ విద్యుత్ సిబ్బంది విధులు

చిట్వేలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చెర్లోపల్లి రహదారి వద్ద గురువారం విద్యుత్ సరఫరా మెయిన్ లైన్ తెగి కింద పడింది. స్థానికుల చేత సమాచారం అందుకున్న సంబంధిత గ్రామ లైన్‌మెన్ ఓబులేసు భాకరాపురం 32/11 కేవీ సబ్‌స్టేషన్ సిబ్బందికి తెలిపి వెంటనే విద్యుత్తు సరఫరాను ఆపుదల చేయించారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ మండల విద్యుత్ శాఖ అధికారి చలపతి ఆదేశాలతో విద్యుత్ లైన్ ను వెంటనే పునరుద్ధరించారు. సత్వరమే స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్త వహించిన విద్యుత్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలు అభినందించారు.

# అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాలు..!

- నేడు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు
- రాపూరు-చిట్వేలి. రైల్వేకోడూరు- తిరుపతి మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం
- తుఫానుతో జిల్లా అంతటా అప్రమత్తం..!   - చెరువుల భద్రతకు ప్రత్యేక చర్యలు
- నదులు, వాగులు, వంకలు, చెరువుల వద్ద బందోబస్తు
- తుంపర్లతో మొదలై ఉధృతరూపం దాల్చిన తుఫాను


అన్నమయ్య జిల్లాలోని రాజంపేట అటవీ డివిజన్ పరిధిలో కొండల నుండి జలపాతంలా వరద నీరు

**అన్నమయ్య, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి**

అన్నమయ్య జిల్లాకు మరో అల్పపీడనం ముంచుకొచ్చింది. ఈ ఆల్పపీడనం జిల్లాపై భారీ ప్రభావం చూపుతూ గురువారం నుండి భా రీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. దీంతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శుక్రవారం జిల్లాలోని విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించా రు. ఈ భారీ వర్షాలతో రాపూరు-చిట్వేలి. రైల్వేకోడూరు- తిరుపతి హైవేలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతూ ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వరద నీరు కొండలు, గుట్టల మీద నుండి వస్తుండడంతో హైవేల్లో సైతం వాహనాల రాకపోకలపై తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అసలే రాజంపేట - తిరుపతి మార్గంలో రహదారి అధ్వాన్నంగా గుంతలమయంగా ఉంది. వర్షం లేనప్పుడే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్న తరుణంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్డుపైకి వరదనీరు రావడంతో మరింత ఇబ్బందికరంగా మారింది. రాజంపేట అటవీ డివి జన్ పరిధిలో అనేకచోట్ల వరదనీరు ప్రవాహంలా కొండలు, గుట్టల నుండి ప్రవహిస్తూ రోడ్లపైకి చేరుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రహదారులు లేని అనేకచోట్ల బురదమయంగా మారాయి. రైల్వేకోడూరు మండలంలోని బాలుపల్లి, రేణిగుంట మండలంలోని మామండూరు వద్ద భారీ వర్షాలకు జాతీయ రహదారిపై వరదనీరు ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో అధికారులు అప్రమత్తమై ఉరుకులు పరుగుల మీద ప్రమాదకర పరిస్థితులున్న చోటకు చేరుకొంటూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. రాజంపేట, రాయచోటి డిపోలకు చెందిన ఆర్టీసి బస్సులలను కూడా భారీ వర్షాల నేపధ్యంలో చాలా రూట్లకు నిలిపివేశారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్న నేపధ్యంలో జిల్లాలో 10కి పైగా జలాశయాలు, 900 పైబడి చిన్నా పెద్దా చెరు వులు, వాగులు, వంకల్లోకి చాలావాటికి పూర్తిస్థాయిలో నీటిమట్టం చేరుకునే అవకాశాలున్నట్టు రైతులు అంచనా వేస్తున్నారు. కొన్ని చెరు వులకు పూర్తిస్థాయి నీటిమట్ట ం చేరుకొని అలుగులు పారే పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. అయితే జిల్లాలోని ఎగువ ప్రాంతాల్లో వర్షం బాగా కురుస్తున్నా ఆ వరద నీటి ప్రవాహం రాజంపేట ప్రాంతంలోని పుల్లంగేరు ప్రవాహం గురువారం సాయంత్రానికి ఎక్కువైంది. పుల్లం పేట మండలంలోని పుల్లంగేరు రైల్వే బ్రిడ్జికి సగం వరకు వరదనీటి ప్రవాహం చేరుకుంది. ఇది మరింత పెరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. పుల్లంగేరు ఉధృతంగా ప్రవహించే పరిస్థితులు కనిపిస్తుండ డంలో జిల్లాలోనే పెద్ద చెరువుగా చెప్పుకునే రాజంపేట మండలం లోని పోలి చెరువు ఈ భారీ వర్షాలతో నిండే పరిస్థితులు కనిపిస్తు న్నాయని ఆయకట్టు రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. అయితే పుల్లంగేరు పారితే కాని ఈ చెరువుకు వరదనీరు వచ్చే పరిస్థితులు లేవు. అయితే తిరుమలలోని పాపనాశనం, గోగర్భం, పూర్తిగా నిండి వరదనీరు ఔట్‌ఫ్లో అవుతున్నందున పుల్లంగేరు శుక్రవారం వరదనీటి తో భారీగా సాగే పరిస్థితులుల కనిపిస్తున్నాయి. చిట్వేలి, రైల్వేకోడూ రు, ఓబులవారిపల్లి, పుల్ల ంపేట, రాజంపేట, నందలూరు, సుండుపల్లి, వీరబల్లి మండలాల్లో చెరువుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలని ఇరిగేషన్ అధికారులకు ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుత తుఫాన్ కారణంగా ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కో వాల్సి వస్తుందోనన్న ఆందోళనతో ముందస్తు జాగ్రత్తలతో జిల్లా మొ త్తం అధికారత్రయం అప్రమత్తమైంది. తుఫాను తుంపర్లతో మొదలై గురువారం సాయంత్రానికి ఉధృతరూపం దాల్చింది. ఇక శుక్రవారం కూడా భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలు చేస్తుంది. శుక్ర, శనివారాల్లో తుఫాన్ ప్రభావం ఏ విధంగా ఉండబో తుందన్న ఆందోళనలో ఆదివారం లోతట్టు ప్రాంతాల ప్రజలకు జిల్లా యంత్రాంగాలు జాగ్రత్తలపై హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే జిల్లాలోని సుమారు 10 వరకు చెరువుల భద్రతపై అధికారత్రయం ప్రత్యేక దృష్టి సారించి ఈ చెరువలు పరిధిలోని ఆయకట్టు రైతులను, ఆక్కడి ప్రజలను అప్రమత్తం చేసినట్టు సమాచారం. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని భావించిన జిల్లా అధికారత్రయం జిల్లాలోని చెరువుల సమీపంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని ఎంపిడిఓ, ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. జిల్లాలోని పోలి చెరువు, ఊటుకూరు చెరువు, గాలివీడు చెరువు, కృష్ణారెడ్డి చెరువు, నగిరిపాడు చెరువు, పుట్లంపల్లి చెరువు, చింతగుంట చెరువు, చిట్లూరు చెరువు, శిబ్యాల చెరువు, సికె దిన్నె చెరువుల సమీపంలో ఒక ప్రక్క చెరువుల భద్రతకు చర్యలు తీసుకుంటూ ప్రజలను కూడా అధికార్లు ముందస్తు జాగ్రత్తగా అప్రమ త్తం చేస్తున్నారు. జిల్లా మొత్తం తుఫాను నేపధ్యంలో అధికారత్రయం అప్రమత్తమైం ది. తుఫాన్ కారణంగా అత్యవపర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక పోలీసు బలగాలను కూడా సిద్ధంగా ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదకరంగా గుర్తించిన పలు

## కంచే చేను మేసిందా.. సంరక్షకుడే భక్షకుడు

- తాతే మనవరాలిపై అత్యాచార యత్నం
- పాప తండ్రి చేతిలో హత్య గావించబడిన వృద్ధుడు



**ఓబులవారిపల్లె, డిసెంబరు 12, ప్రభాతవార్త:**

నేటి సమాజంలో మానవత్వం మంట కలిసిపోతోంది. కంచె చేను మేసిన చందంగా సంరక్షకుడే భక్షకుడు అవుతున్నాడు. అన్నీ తానై కన్నబిడ్డలా సంరక్షణ కలిగి ఉండి ఆలనా, పాలనా చూసుకునే పెద్దలు కామంతో కళ్లు మూసుకొనిపోయి అభం శుభం తెలియని 12 సంవత్సరాల బాలికపై కన్నేశాడు. ఆపై హత్యాచార యత్నం చేసిన సంఘటన ఓబులవారిపల్లె మండలంలో వెలుగు చూసింది. గత వారం రోజుల క్రితం ఓబులవారిపల్లె మండలం ఐలరాజుపల్లెకు చెందిన ఆంజనేయప్రసాద్ దంపతులు జీవనోపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లారు. వారి కూమార్తెను మంగంపేటలో ఉన్న వారి మరదలి వద్ద సంరక్షణలో ఉంచారు. ఆ ఇంట్లో వరసకు తాత అయిన గుట్టా ఆంజనేయులు(56) అనే వృద్ధ వికలాంగుడు ఉండేవాడు. రాను రాను ఆ బాలికను మచ్చిక చేసుకొని కొద్ది రోజుల క్రితం నిద్రిస్తున్న సమయంలో బాలికపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ హత్యాచార యత్నానికి ప్రయత్నించాడని బాలిక తల్లికి ఫోన్ ద్వారా సమాచారం తెలిపింది. ఆమె భర్తకు తెలియకుండా ఓబులవారిపల్లెకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే పోలీసులు స్పందించలేదనే సమాచారంతో పెద్దమనుషుల సమక్షంలో రెండు కుటుంబాలు సర్దుకొని వెళ్లిపోయారు. ఆ తరువాత కువైట్‌లోని ఆంజనేయప్రసాద్‌కు విషయం తెలియడంతో ఆయన బాధకు హద్దులు లేకుండా పోయాయని బోరున విలపిస్తూ ఎలాగైనా ఇలాంటి సంఘటనలు సమాజంలో జరగకూడదని వీరు సమాజంలో బతికకూడదని పథకం వేసుకొని ఇండియాకు వచ్చాడు. వరసకు తమ్ముడైన సింహాద్రితో మంగంపేట 10వ వీధిలో వికలాంగ వృద్ధుడు ఉండడంతో అతన్ని బలమైన రాడ్డుతో కొట్టి హత్య చేసి మళ్లీ అదే రోజు రాత్రి కువైట్‌కు వెళ్లిపోయినట్లు సామాజిక మాధ్యమాల ద్వారా తన ఆవేదనను మీడియాలో పోస్ట్ చేశారు. అభం శుభం తెలియని బాలికపై జరిగిన ఘటనతోనే బాలిక తండ్రి హత్య చేసినట్లు వీడియో ద్వారా ప్రజలకు తెలిపాడు. విషయం తెలుసుకున్న వృద్ధుడు కుమారుడు వెంకటరమణ వారి కుటుంబ సభ్యులు ఓబులవారిపల్లె పీఎస్‌లో ఫిర్యాదు చేయగా వారు విచారించగా ఐలరాజుపల్లెలోని బంధువు సింహాద్రి సహకరించినట్లు తెలిసింది. పూర్తి సమాచారం తెలపడంతో వెంటనే హత్య చేసిన వారి తల్లిదండ్రులను పోలీసులు అదుపులోకి తీసుకొని ఫోన్ ద్వారా హత్య చేసిన ఆంజనేయప్రసాద్‌కు తెలపడంతో జరిగిన విషయం పూసగుచ్చినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల వైరల్ అయింది. ఏది ఏమైనా కొందరి తప్పుల వల్ల కొందరి జీవితాలే నాశనం అవుతున్నాయని మానవతావాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకొని పోతుందని కొందరు చంపడం పట్ల తప్పు పట్టడం, మరికొందరు న్యాయమంటూ చర్చించుకుంటున్నారు. మానవత్వానికి నేటి సమాజంలో తావులేకుండా పోతోందని పలువురు విమర్శిస్తున్నారు.

## టిడ్కో నూతన ఇళ్ళతో నెరవేరిన పేదల కల

ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :**


టిడ్కో ఇండ్ల తాళాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎన్నోఏళ్ళుగా ఎదురుచూస్తున్న టిడ్కో ఇండ్ల లబ్దిదారుల కల ఎట్టకేలకు నెరవేరింది. పట్టణ సమీపంలోని ఎర్రగానిమిట్ట వద్ద ఉన్న టిడ్కో ఇండ్లను గురువారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభించారు. లబ్దిదారులకు ఇండ్ల తాళాలు ఇచ్చి అట్టహాసంగా గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నిరుపేదలకు ఇండ్లు ఇచ్చేందుకు టిడ్కో ద్వారా శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఇండ్లు పూర్తయి ప్రారంభానికి నోచుకోక పేదలు ఇబ్బందిపడుతుంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వచ్చిన నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో నేడు ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు తాళాలు అందించడం జరిగిందన్నారు. మదనపల్లె మున్సిపాలిటికి సంబంధించి 39బ్లాక్‌లకు గానూ 1872 టిడ్కో ఇండ్లు నిర్మించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి టిడ్కోలో ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇళ్లు వచ్చిన ప్రతి ఒక్కరూ నివాసాలు రావాలన్నారు. టిడిపి ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోందన్నారు. ఇంకా ఇండ్లు రానివారికి పక్కాగృహాల ద్వారా పట్టాలు మంజూరు చేసి నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీళ, టిడ్కో ఈఈ దేవిక, డిఈ బలరామయ్య, టిడిపి నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మద్యం ప్రియులకు ధరల మోత వ్యాపారులకు నష్టాల వాత



**రాజంపేట డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మద్యం బాటిల్లపై ధరలు ఏమాత్రంతగ్గలేదు.వాటిపై ఇచ్చే కమిషన్లు పెంచనే లేదు. మద్యం ప్రియులకుధరలు మోత బాగానే మోగుతుంది. వీటిని విక్రయించేవ్యాపారులకు కమిషన్లు పెంచక వారికి నష్టాల వాత పడింది. ప్రభుత్వం రెండు నెలల క్రితం లాటరీలో దక్కిన వ్యాపారులకు మద్యం షాపులను అంటగట్టారు. దీనికిగాను లాటరీలు తెరిచిన రోజే రెంటల్ కింద ఒక్కో షాపు యజమానులు ప్రభుత్వం విధించే ఏడాదికి ఆరు కంతులలో మొదటి కంతును అదే రోజు కట్టించుకోవడం జరిగింది. దీంతోపాటు షాపుల యజమానులు సరుకును కూడా కొనుగోలు చేయడం జరిగింది. అప్పట్లో వారి ఆనందాలకు ఆర్భాటాలకు అవధులు లేకుండా పోయాయి. దీంతో షాపులు దక్కని వారు వాటాల కోసం వత్తిడులు మీద వత్తిడిలు చేసి వాటాలు పొందారు. కనీసం రెండు నెలలు కూడ గడవక ముందే మాకు వాటాలు వద్దు మేము కట్టింది మాకివ్వండ వత్తిడి మీద వత్తిడులు చేసి వివాదాలకు దిగి కొంత మంది వాటా దారులు పోలీసులను, బడా నాయకుల వద్ద పంచాయతీలు కూడ చేస్తున్నట్లు తెలుస్తోంది. సుమారు నెలరోజులపాటు మద్యం వ్యాపారులకుదుకాణాలకు సంబంధించి లైసెన్సులు జారీ చేయడంబాగా ఆలస్యం అయింది. దీంతోవ్యాపారులుప్రభుత్వం విధించిన షరతులను పక్కనపెట్టి ఎక్కడపడితే అక్కడ తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనికి ప్రభుత్వము కూడ అనుమతులు ఇచ్చింది. అయితే అనువైనచోట షాపులను ఏర్పాటు చేసుకోలేకపోవడంతో మొదటి నెల సక్రమంగా సరుకును పొందలేక ఉన్న సరుకును విక్రయించుకోలేక వ్యాపారులు బాగానే నష్టపోయారు. దీనికి తోడు రెండో నెల పూర్తి కాకముందే రెండో కంతు కట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు యజమానులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. ఈ రెండు నెలల కాలంలో రెండు కంతులు కట్టి, బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి, సరుకును కొనుగోలు చేయాలంటే మద్యం యజమానుల పరిస్థితి ఆదిలోనే అటకెక్కింది. దీనికి తోడు ప్రభుత్వం అందించే మద్యం రేట్లు ఏ మాత్రం తగ్గలేదు. పాత మందు అందించలేదు ఇప్పటికి జగన్ బ్రాండులే అమ్ముతున్నారు. అయితే వారికి పెంచుతామన్న 1520 శాతాల కమిషన్ల కూడా పెంచే ఊసే కనపడలేదు. దీనికి తోడు 99 రూపాయలకు విక్రయించే చీప్ బాటిల్ పైన రెండు మూడు రూపాయల కంటే ఎక్కువ కమిషన్ కూడా ఇవ్వడం లేదని, వీటిని అధికంగా విక్రయిస్తే మద్యం యజమానుల పని అధోగతేనని అంటున్నారు. దీంతో మద్యం వ్యాపారులు ఒక్కో రోజుకుఒక్కో షాపులోమూడు నాలుగు కేసులు కంటే ఎక్కువ విక్రయించడం లేదు. మిగిలిన మద్యం కొనాలంటే అధిక ధరలతో మద్యం ప్రియులు ధరలు మోతను మోయలేకున్నారు. అన్నమయ్య జిల్లాలో 111 మద్యం షాపులకు లాటరీలు నిర్వహిస్తే వాటి కోసం పోటీలు పడి ఒక్కొక్క ఏరియాలో నాలుగు నుంచి 10 వరకు ఒక్కో వ్యక్తి కొన్నిచోట్ల మరి కొంతమంది కలసి లాటరీలను వేశారు. అయితే 10 , 20 లాటరీలు కట్టిన వారికి ఒకటి కూడా దక్కని దాఖలాలు ఉన్నాయి.దీంతో లాటరీలో తగిలిన వారితో వాటాలుకూడా తీసుకోవడం జరిగింది.ఇప్పటికే కొన్ని షాపులకు 11 లక్షలు చొప్పున, ఇంకొన్ని షాపులకు ఇంకా అదనంగాను మొదటి రెండవ కంతులు కట్టవలసి వచ్చింది. ఈ రెండు నెలలకేమద్యం వ్యాపారులకు ప్రభుత్వం అందజేసే9.5శాతం కమిషన్తో లక్షల్లోనే నష్టపోయారు. వాటాదారులు వాటా నుంచి ఉపసంహరించుకునేందుకు వివాదాలతో కూడిన పంచాయతీలు చేసుకుంటున్నారు. వాటాదారుల మధ్య విభేదాలతోకొన్ని షాపుల యజమానులు షాపుల్లోకి మద్యంకొనుగోలు చేయనట్లు తెలుస్తుంది. మరి కొంతమంది ఇప్పటికీ రెండవ కంతును చెల్లించనట్లు కూడా తెలుస్తుంది. ఈనెల 16 లోపు రెండవ కంతు చెల్లించకపోతే వారిపై లక్షల్లో అదనపు భారం కూడా పడేటట్లు కనబడుతుంది. అసలు కంతుకేవాటాదారులు విభేదించి నష్టాలతో కొనసాగలేమని ముందు కట్టిన కంతులనే వాపసు ఇవ్వాలని బాగానే విభేదాలు వాటాదారుల మధ్య ముదురుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం కమిషన్లు పెంచక పోతే మద్యం వ్యాపారులు మూడో కంతుకు చాలావరకు షాపులను మూతలు వేసుకునే పరిస్థితి కనబడుతున్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు ప్రభుత్వ నిబంధనల్లో ఏమాత్రం సడలింపులకు చోటు లేకుండా పోయింది. సొమ్ము చేసుకునేందుకు పల్లెల్లో బెల్ట్ షాపుల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తే కఠిన చర్యలు క్రిమినల్ కేసులని కఠినమైన ఆదేశాలు ఇవ్వడంతో బెల్టు షాపులు కోసం ఎగబడే పల్లెల వాసులు కూడా వాటి పట్ల విక్రయించేందుకు భయపడి పారిపోతున్నారు. దీంతోమద్యం వ్యాపారులకు అధిక నష్టాలు కూడా చోటు చేసుకునే పరిస్థితి. కమిషన్ల పెంపు కోసం ఇప్పటికే మద్యం వ్యాపారులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకుఅధిష్టానానికి ఎరుకయ్యే విధంగా ధర్నాలు కూడాచేయడం జరిగింది. అయితే ప్రభుత్వం ఆ మాత్రం ఇంతవరకు మద్యం కమిషన్ల పెంపు కనికరం చూపడం లేదు.

## వర్షంలో ఒంటిమిట్టకు ఎమ్మెల్యే ఆకేపాటి పాదయాత్ర

**రాజంపేట డిసెంబర్ 12 ప్రభాత వార్త**



రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రతి ఏటా చేపట్టే పాదయాత్రలో భాగంగా గురువారం భారీ వర్షం కురుస్తున్నప్పటికీ ఒంటిమిట్ట కోదండ రాముడిని దర్శించుకునేందుకు పాదయాత్ర చేపట్టారు. ఇప్పటివరకు 22 సార్లు కలియుగ వైకుంఠ దైవం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు పాదయాత్ర చేసిన అనంతరం ఒంటిమిట్ట కోదండ రాముని వద్దకు కూడా పాదయాత్ర చేపట్టడం ఇప్పటికీ పదేళ్లుగా కొనసాగుతుంది. ఇందులో భాగంగానేగురువారంపదవ పాదయాత్రను ఒంటిమిట్టకు భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా చేపట్టడం జరిగింది.వర్షంలో కూడాఈయనకుపార్టీ నాయకులు కార్యకర్తలు నందలూరు, బోయనపల్లి, రాజంపేట, ఒంటిమిట్టలో కూడా వర్షాన్ని లెక్కచేయకుండాఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించి పాదయాత్రను జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలోఅనిల్ కుమార్ రెడ్డి, చొప్ప ఎల్లారెడ్డి, భరత్ కుమార్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ పున: ప్రతిష్ట మహోత్సవములు

**బద్వేలు, డిసెంబర్ 12 ప్రభాత వార్త**

పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గత నాలుగు రోజులుగా కన్నుల పండువగా అయ్యప్ప స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వాముల శరణు ఘోషల మధ్య హరిహరసుతుడు, అయ్యప్ప స్వామి ఆలయ పున: ప్రతిష్ట మరియు విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట మహోత్సవ అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు రాగిమాను ప్రతాప్ కుమార్, మునెయ్య, గంగసాని వేణుగోపాల్ రెడ్డి ప్రభాకర్, శ్రీనివాసులు, లతోపాటు పలువురు అయ్యప్ప స్వామిఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులచే శాస్త్రో క్తంగా పునః ప్రతిష్ట కార్యక్రమాలు అత్యంత వైభవ పీతంగా నిర్వహించారు... జిల్లాలోనే ఎక్కడా లేనటువంటి విధంగా అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించారు.. గురువారం నాటి పూజలలో యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట మహోత్సవములను కన్నుల పండుగగా గావించారు. అనంతరం ప్రాతఃకాల పూజ, చండీ పారాయణం, రుద్ర పారాయణం, దీక్ష హోమం, శాంతి, పౌష్టిక మూలమంత్ర హోమములు, బింబ కలాన్యాసము, పూర్ణాహుతి, కుంభాభిషేకము తదితర పూజా కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గురువారం నాటి కార్యక్రమాలలో తెల్లవారుజామున టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్నవారిలో బద్వేల్ ఎమ్మెల్సీ డీ సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, కుడా మాజీ చైర్మన్ సింగసాని గురు మోహన్ , సింగసాని శివయ్య,మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, కరెంటు రమణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, పివిఎన్ ప్రసాద్, వెంగళరెడ్డి, లకిడి విజయభాస్కర్, రైస్ మిల్ ప్రసాద్, రంతు గోపాల్ టిడిపి మరియు వైసిపి ముఖ్య నేతలు మరియు బద్వేల్ పట్టణ ప్రజలు, అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు





## పర్యావరణాన్ని కాపాడుతూ అభివద్ధి చెందాలి

**పీలేరు,నవంబరు 12 ప్రభాతవార్తః**




జీవకోటి మనుగడకు పర్యావరణం ద్వారా ముప్పు వాటిల్లకుండా రంగంలో ఉన్న అవకాశాలు అందిపుచ్చుకుని అభివద్ధి చెందాలని ఏపీ టూరిజంశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రమణప్రసాద్ అన్నారు. గురువారం పీలేరు సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వాణిజ్య శాస్త్రవిభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన పర్యావరణ పర్యాటక రంగం -సుస్థిర అభివద్ధి అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈసదస్సు న్యూఢిల్లీకి చెందిన కౌన్సిల్ ఆఫ్ సైన్సు రీసెర్చు ఆర్థిక సహకారంతో రెండు రోజులు పాటు ఈసదస్సు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రమణ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పర్యాటక రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధికమించి పర్యావరణానికి నష్టం జరగకుండా అభివద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పర్యాటక రంగం 1990 నుంచి 28-30 శాతం అభివద్ధి నమోదై తలసరి ఆదాయం 6శాతంకు పెరిగిందన్నారు. ఈరంగంలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని, వీటన్నింటిని విద్యార్థులు అందిపుచ్చుకుని పేదరిక నిర్మూలనకు పాటుపడాలని ఆయన సూచించారు. ఈరంగాన్ని పరిరక్షించుకుంటూ భవిష్యత్తు తరాలకు కావలసినటువంటి సహజవనరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆసియా ఖండంలోనే పర్యావరణ పర్యాటకానికి మంచి భవిష్యత్తు ఉందని యూరప్ ఖండం నుంచి ఎన్నో విషయాలు అవలంబించవచ్చునని ఆయన అన్నారు. 2023లో కేంద్ర ప్రభుత్వం అమత్ దరోహార్ పథకం ద్వారా పర్యాటక రంగాన్ని అభివద్ధి పరిచేందుకు పూనుకుందని ఎంతో శుభపరిణామమని అన్నారు. రాష్ట్రానికి ఎంతపొడవైన తీర రేఖ ఉన్నందున అటవీ విస్తీర్ణం, కొండ ప్రాంతాలు, నదులు, దఢమైన భౌగోళిక పరిస్థితులు తదితరాల వలన రాష్ట్ర పర్యావరణ రంగానికి భవిష్యత్తు ఉందని ప్రభుత్వాలు ఎంతో ప్రణాళికతో రాష్ట్ర అభివద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, కన్వీనర్ లెఫ్ట్ నెంట్ వెంకటరమణయ్య, వివిధ రాష్ట్రాల నుంచి కేంద్రీయ విశ్వ విద్యాలయ ఆచార్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఎరతెరపులేని వర్షం

వరి, టమోటా పంటలకు నష్టం

తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

**నిమ్మనపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :**

మండలంలో గురువారం నుంచి ఎడతెరపు లేని తుఫాన్‌కు మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తుఫాన్‌తో పాటు చలి అధికంగా ఉండడంతో వృద్ధులు ఇండ్లకే పరిమితం అయ్యారు. మూగ జీవులైన ఆవులు, గొర్రెలు, మేకలు, ఇండ్లవద్దనే ఉండడంతో మేతకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. మండలంలో రెండు దఫాలుగా తుఫాన్ రావడంతో వరి, టమోటా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కూలీల కోసం రోజూ మదనపల్లెకు వెళ్ళి జీవన భృతి చేసుకునేవారు బస్టాండులో నాలుగు చక్రాల బండ్లువారు, వ్యవసాయ కూలీలు, పొట్టకూటికోసం ఆటోలు తిప్పుకునేవారు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. మండలంలో గురువారం నుంచి ఆదివారం వరకు తుఫాన్ ప్రభావం అధికంగా ఉందని రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని తుఫాన్‌పై అత్యవసర సమావేశం గురువారం నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామ్‌ప్రసాద్, ఆర్ఐ అనంతలక్ష్మి, విఆర్ఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు.



# నిధుల దుర్వినియోగంపై విచారణ



**వీరబల్లి, డిసెంబర్12, ప్రభాత వార్త :**
మండలంలోని వంగిమళ్ల గ్రామంలో పనులు చేయకుండానే గ్రామ పంచాయతీ నిధులను గ్రామ సర్పంచ్ దుర్వినియోగం చేశారంటూ ఈనెల 9వ తేదీన అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ సెల్‌లో ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. టిడిపి నేతల ఫిర్యాదు మేరకు బుధవారం భారీ పోలీస్ బందోబస్తు మధ్య గ్రామ సచివాలయంలో రాజంపేట డిఎల్ పిఓ మస్తాన్‌వలి విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమికంగా సంవత్సరానికి ఎంత నిధులు వచ్చాయి ఎంత ఖర్చు పెట్టారనే విషయాన్ని పరిశీలించామన్నారు. ప్రాథమికంగా పరిశీలన చేసి అనంతరం క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలను పరిశీలన చేసి తుది రిపోర్టును వారంలోపు కలెక్టర్‌కు పంపిస్తామన్నారు. ఈ విచారణలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా గ్రామ సచివాలయం వద్ద రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐలు, పోలీసులు బందోబస్తు నిర్వహించడం జరిగింది.

## మండల వ్యాప్తంగా భారీ వర్షాలు

**పెనగలూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా వర్షాలు భారీగా కురుస్తున్నాయి. చెరువులు కుంటలు నీటితో కళకళ లాడుతున్నాయి. యువత చేపల వేటకు ఉత్సాహంగా వెళుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు, చెయ్యేరు మరియు గుంజనేరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల రెవెన్యూ అధికారులు మండల ప్రజలకి సూచించారు.

## రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం



**సుండుపల్లి, డిసెంబర్12,ప్రభాతవార్త :**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పోరుబాటలో భాగంగా మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే రైతు సమస్యలపై పోరుబాటలో పాలుపంచుకోవాలని మండల వైసీపీ కన్వీనర్ రామస్వామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు రాయచోటి లోని వైసిపి కార్యాలయం వద్దకు వైఎస్ఆర్ కార్యకర్తలు, వైసీపీ నాయకులు రైతులు పాల్గొనాలని తెలిపారు అనంతరం ఉదయం 10:30 గంటలకు కలెక్టర్ను కలిసి వినత పత్రం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు. కావున మండలంలోని రైతు సోదరులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## 14న పౌర్ణమి పూజలు

**పులివెందుల రూరల్, డిసెంబరు 12, ప్రభాతవార్త :**
పులివెందుల మండలంలోని మోట్నూతలపల్లి గ్రామ లో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో ఈ నెల 14న శనివారం పౌర్ణమి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. దాతలు, భక్తుల సహకారంతో 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2024 నవంబరు నెల వరకు అనగా పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసినట్లు తెలిపారు. శనివారం శివభక్తుల ప్రోత్సాహంతో పౌర్ణమి పూజలు సాయంత్రం 5.00 గంటల నుండి గణపతి పూజ, ఏకవార పంచామృత రుద్రాభిషేకము పూజా కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

## సంకల్ప్ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వీరబల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



సంకల్ప్ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అజంతుల్లా తెలిపారు గురువారం ఆయన జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ సూచనల మేరకు వెనుకబడిన విద్యార్థులకు అందరికీ సబ్జెక్టు వారీగా క్వశ్చన్ బ్యాంక్స్ ను అందజేయడం జరిగిందని వీటి ద్వారా విద్యార్థులు ఇంటర్ బోర్డు ప్రవేశపెట్టిన సంకల్ప్ 2025 ప్రోగ్రాం అనుసరించి విద్యార్థులను వంద రోజులపాటు తర్ఫీదునిచ్చి రాబోయేటువంటి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి నిరసన గళం



**మైదుకూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**
పట్టణంలో వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు వైఎస్ఆర్సిపి శ్రేణులు పోస్టర్ విడుదల చేసి ప్రజలు రైతన్నలు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్నదాతలకు పెట్టుబడిసాయం క్రింద ఏడాదికి రూ20,000 ఇస్తామని,సూపర్ సిక్స్ హామీలను అమలు,దళారి వ్యవస్థను తొలగించి దాన్యానికి కనీస మద్దతు ధర,తడిసిన,రంగుమారిన దాన్యాన్ని కొనుగోలు, తేమలెక్కలతో రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడం,ఉచిత పంట బీమాను పునరుద్దరించాలని,రైతాంగం పై అదనపు భారం మోపే చర్యలకు మంగళం పాడాలని కోరుతూ డిసెంబర్ 13 శుక్రవారం ఉదయం10 గంలకు అన్ని మండలాల నుండి అన్నదాతకు అండగా వైఎస్సార్ సిపి శ్రేణులు, ప్రజలు, రైతాంగం వేలాదిగా కదలి రావాలని. కడప వైయస్సార్ సిపి కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం వినతి పత్రం కలెక్టర్ గారికి ఇచ్చేందుకు రైతులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌బాబును అరెస్టు చేయాలి

**మదనపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లో టివి-9 విలేకరి రంజిత్‌పై సినీనటుడు మోహన్‌బాబు చేసిన దాడికి నిరసనగా గురువారం పట్టణంలోని సబ్‌కలెక్టరేట్ వద్ద పాత్రికేయులు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ బండపల్లి అక్కులప్ప, జిల్లా కార్యదర్శి ఎస్.వంశీధర్, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమేష్‌రాయల్‌లు మాట్లాడుతూ మోహన్‌బాబుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులు వాసు, సురేష్, కిరణ్, శ్రీధర్‌బాబు, శ్రీనివాస్‌గౌడు, శ్రీనివాసులు, రవి, ప్రసాద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :**
ప్రైవేటు పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కృష్మా జల్లా అధ్యక్షులు లెక్కల జోగిరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పవన్‌ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఆ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోగిరామిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల22వ తేది కడపలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరిస్తూ గత ప్రభుత్వం అమ్మఒడిని ప్రవేశపెట్టి విద్యార్థికి రూ.15వేలు వంతున ఇస్తామని చెప్పి ఐదేళ్ల కాలంలోమొదటి సంవత్సరం రూ.15వేలు , రెండవ సంవత్సరం రూ.14 వేలు మూడవ సంవత్సరం రూ.13వేలు మాత్రమే ఇచ్చి 5 సంవత్సరాలలో 3 సంవత్సరాలు మాత్రమే ఇచ్చి మమ అనిపించిందన్నారు.



దీనివలన ప్రైవేటు పాఠశాలలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆ డబ్బు తల్లుల అకౌంట్‌లో వేయడం వలన వారు ఆ ఫీజులు చెల్లించడంలోజాప్యం వహిస్తూ తమ అవసరాలకు వాడుకుని పాఠశాలల వారిని ఇబ్బందులకు గురిచేశారన్నారు. కావున ప్రస్తుతప్రభుత్వమైనా దీని గురించి పునరాలోచించి ప్రైవేటు పాఠశాలలను దృష్టిలో ఉంచుకుని న్యాయం చేయాలని కోరారు.

## పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

**దువ్వూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్‌లో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ గ్రామాల అభివృద్ధిపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయాలంటే సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర వహించాలన్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయం తక్కువగా ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా పంచాయతీలో పరిశుభ్రత, మురికి నీరు తదితర వాటిని లేకుండా చేయాలని అలాగే వీధి దీపాలు ఏర్పాటుచేయాలన్నారు. వీటి అన్నింటిపై పంచాయతీ సర్పంచ్‌లు కార్యర్శులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మండల స్థాయి అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివకుమార్, వెలుగు ఏబీఓం వేణుగోపాల్ రెడ్డి, ఏపీఓ వసంతకుమార్, అమౌస్, సర్పంచులు, కార్యదర్శులు, సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో జాగ్రత్త వహించాలి

**దువ్వూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



ఈ నెల 14వ తేదిన జరిగే నీటి సంఘాల ఎన్నికలలో ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది జాగ్రత్తగా ఉండి ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నీటి సంఘాల ఎన్నికల సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 14వ తేది ఉదయం నామినేషన్‌ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ, ఎన్నికల నిర్వహణ అనంతరం చైర్మెన్ ఎన్నిక ఉంటుందని వాటిని అన్నింటిని బాధ్యతగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా నీటి సంఘాల ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ వేణుగోపాల్, కరీముల్లా, వీఆర్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికలని బహిష్కరిస్తున్నాం

**ఖాజీపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



ఖాజీపేట మండలంలో శనివారం నాడు సాగునీటి ఎన్నికలు జరగాల్సి ఉండగా వాటిని బహిష్కరిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి ప్రకటించారు. గురువారం నాడు ఖాజీపేట వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ చైర్మెన్ రాఘవరెడ్డిలు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వానికి సాగునీటి ఎన్నికలు పకడ్బందిగా, చిత్తశుద్ధిగా నిర్వహించాలన్న ఆలోచన లేదని, పైకి మాత్రం సాగునీటి ఎన్నికలని రహస్య ఓటింగ్ ద్వారా బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తామని ప్రకటనలు చేస్తూ క్షేత్రస్థాయికి వచ్చే సరికి ప్రకటనకి విరుద్ధంగా ఎన్నికలకి సంబంధించిన ఓటర్ల జాబితాను ప్రతిపక్షానికి ఇవ్వకుండా చేయ డం అలాగే బ్యాలెట్ గుర్తుల ద్వారా కాకుండా నంబర్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారినే ఎన్నుకునేందుకు దొడ్డిదార్లు వెతుక్కుంటోందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నిర్వహణ తీరు, లోపభూయిష్టమైన, చిత్తశుద్ధితో నిర్వహించిన ఈ సాగునీటి ఎన్నికలని వైకాపా పార్టీ బహిష్కరిస్తోందని వారు ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో ఖాజీపేట వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ చైర్మెన్ రాఘవరెడ్డి, దుంపలగట్టు సర్పంచ్ రామకృష్ణారెడ్డి, వైకాపా నాయకులు శెట్టిపల్లి సిద్ధారెడ్డి, బుజ్జి, కూనవారిపల్లె సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన-అభివృద్ధి అంశాలపై శిక్షణ

**ఖాజీపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



ఖాజీపేట మండలంలో గురువారం నాడు రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రభుత్వ సుస్థిర పాలన మరియు అభివృద్ధి అంశాల మీద శిక్షణా తరగతులను మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ దివిజ సంపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దివిజ సంపతి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా మండలంలోని ప్రతి పంచాయతీ, ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పరచాలని అందుకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సమన్వయ పరచుకుంటూ అభివృద్ధి పథంలోకి మండలాన్ని తీసుకువెళదామని పిలుపునిచ్చారు. సదరు శిక్షణా తరగతులకు మండల సూపరిండెంట్ వెంకట రమణ, సర్పంచ్‌లు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, ఎనర్జీ అసిస్టెంట్స్, వెటర్నరీ అసిస్టెంట్స్ మరియు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

### జోరుగా వర్షాలు.. మిగిలిన చెరువుల నిండు పై రైతుల ఆశలు

**చిట్వేలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



తుఫాను ప్రభావం తో బుధవారం రాత్రి నుంచి వాతావరణం పూర్తిగా మారింది. గురువారం ఉదయం మొదలు సాయంత్రం వరకు వర్షం జోరుగా కురుస్తుంది. వీదురు గాలులు అంతగా లేకపోవడంతో అరటి సాగులో ఉన్న రైతులకు కాస్త ఊరట కలిగింది. మండల పరిధిలోని యల్లమరాజుచెరువు,నాగవారం చెరువు, గొట్టిమానుకోన రిజవాయర్, సిదారెడ్డిపల్లి మొక్కల చెరువు గత పెంగల్ తుఫాను కారణంగా పూర్తి స్థాయిలో నిండాయి.కాగా రాజుకుంట,నగారిపాడు,పొల్లోపల్లి చిన్న చెరువు, దేవమాచుపల్లి,మైలపల్లి, మాలే మార్పురం చెరువులకు సగభాగం మేర నీరు చేకూరినట్లు స్థానికులు తెలిపారు. గడిచిన రెండు రోజుల్లో పలు గ్రామాల్లో చేపట్టిన వరి విత్తనం పూర్తిగా దెబ్బ తిన్నదని రైతు సోదరు లు వాపోతున్నారు. మరో రెండు రోజులు పాటు భారీ స్థాయిలో వర్షాలు ఉండడంతో, ఈ ఏడాది మిగిలిన చెరువులు పూర్తిస్థాయిలో నిండుతాయని రైతులు గ్రామ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. తుఫాను పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రెవిన్యూ, పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## రెవెన్యూ సదస్సులకు తుపాను ఎఫెక్ట్

**తంబళ్లపల్లె, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి సచివాలయంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సు తుపాను కారణంగా రైతులు లేక గ్రామసభలు వెల వెల పోయింది. ఉదయం 9 గంటలకే అధికార యంత్రాంగం హాజరైన వర్షం కారణంగా రెవెన్యూ సదస్సులో కేవలం 10 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ హరిప్రసాద్ మాట్లాడుతూ గుండ్లపల్లి పంచాయతీలో డికెటి పట్టా, ఇంటి పట్టా, తన భూమిని సర్వే చేయించాలని తమ పొలానికి దారి సమస్య పరిష్కరించాలని ఒక్కొక్క రైతు ఫిర్యాదు చేయగా రెవెన్యూ రికార్డులలో తమ భూములు నమోదు చేయాలని 6 మంది రైతులు అర్జీలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జోగేంద్ర, సబ్ రిజిస్టర్ మురళీ కృష్ణారెడ్డి, డీటీ రవీంద్ర, ఆర్ఐ ముద్దుకృష్ణ, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అదికారి రామరాజు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న భక్తులు

**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త :**



బద్వేల్ మున్సిపాలిటీ నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి పుణ: విగ్ర ప్రతిష్ట మహోత్సవం గురువారం వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, తెల్లవారుజాము నుండి పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో అయ్యప్ప మాల ధారణ వారు మరియు పలువురు భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించి స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సముద్రాల పుల్లయ్య పబ్బ తి సత్యనారాయణ పెరుగు వెంకటయ్య కుటుంబ సభ్యులు, తో పాటు పలువురు నాయకులు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు తోపాటు విశేష సంఖ్యలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణాలపై దృష్టి సారించండి

**తంబళ్లపల్లె, డిసెంబరు 12, ప్రభాతవార్త:**



మండలంలో జరుగుతున్న పక్కా గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన హౌసింగ్ డీఈ వెంకట్‌రెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. మండలంలో హౌసింగ్ లే అవుట్లతో పాటు అసంపూర్తిగా పలు దశలలో నిర్మాణాలు జరుగుతున్నా పక్కా గృహాలను పూర్తి చేయడానికి లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సహకరించాలన్నారు. అదే విధంగా పంచాయతీలలో తుఫాను కారణంగా పారిశుద్ధ్యం, తాగునీటి కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించి ముందస్తుగా వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బందిని పురమాయించి కార్యదర్శులు సహకరించాలన్నారు. ఈ సమీక్షలో ఏవో థామస్ రాజా, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, ఏఈలు సుజాత, హరినాథ్, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహల్‌లో రెవెన్యూ సదస్సు విజయవంతం

**కలికిరి, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
మండలంలోని మహల్ పంచాయతీలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ నవీన్ ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సు విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్‌నవీన్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు, రైతులు రెవెన్యూ సదస్సుపై ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో ఆరు అర్జీలు సమస్యలపై వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మహ్మద్ అలీ, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ నాయకులు మున్వర్ అలీ, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అందనంత ఎత్తులో ఆధార్

**తంబళ్లపల్లె, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ అభాగ్యులకు అందనంత ఎత్తులో ఉండి తీవ్ర అసౌకర్యంగా ఉంది. ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ సెంటర్ కోసం నిత్యం వికలాంగులు, నడవలేని వృద్దులు, చిన్నపిల్లల తల్లులు, అనారోగ్యం బారిన పడిన రోగులు పేరు మార్పులు, చేర్పులకు ఆధార్ లింక్ కోసం వస్తున్నారు. ఆధార్ సెంటర్ 2వ అంతస్తులో ఉండడంతో వారు వెళ్లడానికి పడరాని పాట్లు పడుతున్నారు. గురువారం గోపిదిన్నెకు చెందిన ఓ వృద్దుడు ఆటోలో నుంచి కింది నుంచి అవస్థలు పడుతూ కాళ్లపై దేకుతూ పైకి వెళ్లడానికి నరకయాతన పడుతున్నాడు. ఈ ఘటన చూసిన వారు అయ్యో పాపం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను గమనించిన తెదేపా మహిళా నేత సిద్దమ్మ ఆధార్ సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసి మానవత్వంతో నడవలేని వారికి కిందికి వచ్చి వేలిముద్రలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆధార్ సెంటర్‌ను కింది గదికి మార్చాలని పలువురు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం

**పెండ్లిమర్రి, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
మండలంలోని రేపల్లె సమీపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని బుధవారం అర్ధరాత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందడంతో సీఐ చల్లనిదొర, ఎస్సై మధుసూదన్‌రెడ్డిలు ఘటనా స్థలానికి చేరుకొని విగ్రహాన్ని పరిశీలించారు. ఫిర్యాదుదారుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**- రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జి సుగవాసి**

**సిద్దవటం, డిసెంబరు 12, ప్రభాతవార్త:**



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. సిద్దవటం మండలంలో ఇద్దరు బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు సుగవాసి అందజేశారు. సిద్దవటం మండలంలోని మాధవరం పంచాయతీ, బంగారుపేట గ్రామానికి చెందిన గుండ్ల భక్త కుచేలయ్యకు రూ.30వేలు, సిద్దవటం గ్రామ పంచాయతీకి చెందిన మోడం సునీకు రూ.30వేలు చెక్కును గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుగవాసి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ కకూటమి ప్రభుత్వం ఏర్పడక ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరిస్తూ ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**పెండ్లిమర్రి, డిసెంబరు 12, ప్రభాతవార్త:**



మండలంలోని రేపల్లె సమీపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండల తెదేపా కన్వీనర్ ఎస్‌పి.గంగిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధ్వంసం చేసిన వారిని శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డికి తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగమల్లారెడ్డి తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులలో ఎస్సీ ఎస్టీ భూ సమస్యలను తీర్చండి : ఎంపీపీ



**సుండుపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**
మండలంలోని ఎస్సీ ఎస్టీ భూ సమస్యలను ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో తీర్చాలని ఎంపీపీ మూడే రాజమ్మ అన్నారు. గురువారం మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ మండలంలో ఎస్సీ ఎస్టీలు ఎక్కువగా ఉన్నారని వారికి భూ సమస్యలు కూడా అధికంగా ఉన్నాయని అలాగే భూతగాదాలు ఆన్లైన్ చేయడము లేదని తక్షణమే రెవెన్యూ సదస్సులో వాటిని తీర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులతో ఆమె మాట్లాడి భూ తగాదా విషయాలు పరిష్కరించుకోవడానికి ఇది మంచి వేదిక అన్నారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలన్నింటినీ ఈ సదస్సులో తీర్చుకోవాలన్నారు. అలాగే అధికారులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ మండలంలో ఎస్సీ ఎస్టీలు భూ సమస్యల తగాదా విషయం మీ వద్దకు తీసుకొస్తే ఖచ్చితంగా వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం ఉపాధ్యక్షుడు మూడే ఆనంద నాయక్, మండల ప్రత్యేక అధికారి జయరాముడు డిప్యూటీ తాసిల్దార్ జయన్న, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు భాషోద్ధారకుడు.. సర్ సి. పి.బ్రౌన్

**వేంపల్లి, డిసెంబరు 12, ప్రభాతవార్త :**



సర్ సి. పి.బ్రౌన్ ఆంగ్లేయుడయినప్పటికీ తెలుగు భాషోద్ధారకుడని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. వేంపల్లిలో గురువారం బ్రౌన్ 140 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుడైన బ్రౌన్ దొర తెలుగు భాష నేర్చుకుని, తెలుగు నిఘంటువును రచించి,వేమన పద్యాలు సేకరించి తెలుగు భాషకు ఎనలేని సేవ చేసి తెలుగు సూరీడుగా ప్రకాశించాడని కొనియాడారు. బ్రౌన్ దొర లేకపోయి ఉంటే అమూల్యమైన వేమన పద్యాలు మనకు లభించి వుండేవి కావన్నారు. బ్రౌన్ దొర వర్ధంతి సాక్షిగా తెలుగు భాషోద్ధరణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, వినయ్, వెంకటేష్, మహబూబ్ బాషా, బాలం సుబ్బ రాయుడు, బద్రి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా

**సిద్దవటం, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
సిద్దవటం మండలంలోని మాచుపల్లి, దేగనవారిపల్లె పరిసర నదీ పరివాహ ప్రాంతాల్లో నిత్యం వాహనాలు పెన్నానది నది నుంచి అక్రమంగా బరితెగించి వివిధ ప్రాంతాల్లో ఒక ట్రాక్టర్ విలువ రూ.4వేలకు విక్రయిసున్నన్నా అటువైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణం కోసం స్థానికులకు ఉచితంగా ఇసుక రవాణా చేయాలే తప్ప ఇతర ప్రాంతాలలో విక్రయించకూడదని ఆదేశాలిచ్చినా అక్రమార్కులు ఉచిత ఇసుక ముసుగులో వేల రూపాయలు సంపాదిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఒంటిమిట్ట సీఐ బాబును వివరణ కోరగా సిద్దవటం మండలంలో మాచుపల్లి, దేగనవాండ్లపల్లె తదితర పెన్నా పరివాహక ప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా కడపకు తరలిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని నిఘా వేగవంతం చేసి ఇసుక అక్రమ రవాణా జరగకుండా పలు ప్రాంతాల్లో మా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని ఇటీవల కొన్ని వాహనాలు పట్టుకొని అపరాధ రుసుం జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి ఎస్సై శివప్రసాద్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**సిద్దవటం, డిసెంబరు 12, ప్రభాతవార్త:**



మండలంలోని లింగంపల్లి, కడపాయపల్లె గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. పలు భూ సమస్యలపై ఆ ప్రాంత రైతులు అర్జీలు సమర్పించి సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలత మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రవేశపెట్టిందని ప్రతి రైతు భూ సమస్యలు పరిష్కరించుకోవాలని లింగంపల్లి, కడపాయపల్లె గ్రామాల్లో ఉన్న రైతులు 15 అర్జీలు ద్వారా సమస్యలు తెలిపారని పరిష్కారం చేస్తామన్నారు. పల్లె ప్రాంతాల్లో ఎలాంటి సమస్య లేకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సుదర్శన్, వీఆర్వో, సంటయ్య, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలు

**సిద్దవటం, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం సభాభవనంలో గురువారం సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో మొహతాజ్ యాస్మిన్ మాట్లాడుతూ గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి ఎల్ఎస్‌డీజీ లోకలైజేషన్ డెవలప్‌మెంట్ గోల్డ్ స్థానికేతర స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు మొదటి రోజు శిక్షణ తరగతులు జరిగాయని, ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టుల సంఖ్యను తగ్గించే జీవో 145ను రద్దు చేయండి

**కడప లీగల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న ఫస్ట్ ఏడీజే కోర్టులలో ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం జరగాల్సిన క్రిమినల్ కేసులు జరిగే అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 145ను తక్షణం రద్దు చేయాలని రాయచోటి న్యాయవాదులు కోర్టు విధులను రెండు రోజులు బహిష్కరించి అనంతరం అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను కలిసి జీవో రద్దుకు తాము చేస్తున్న ఆందోళనను ప్రభుత్వానికి వివరించాలని వినతిపత్రం అందజేశారు. న్యాయ వ్యవస్థను ప్రజలకు దూరం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.రెడ్డయ్య, సహాయ కార్యదర్శి నాగముని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.ఈశ్వర్, సీనియర్ న్యాయవాదులు రాజ్‌కుమార్ రాజు, ధనుంజయ్‌కుమార్, చిన్నయ్య, రామాంజులు, మిఠాయి, ఖాదర్‌బాషా, వరలక్ష్మి, జూనియర్ ఆనంద్, ఉత్తేజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


WANTED

I.T.I Electrical & Electrionics Bc-A(W) For the Post of Skilled Contractor LabourContact: M/s SN Constructions. Kadapa.

## రెవెన్యూ సదస్సులో వినతులు వెలువ



**మైదుకూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మైదుకూరులో ఎంపీడీవో ఆఫీసు ఆవరణంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడమైనది. పట్టణ ప్రజలు పలు సమస్యలపై మండల తాసిల్దారు రాజసింహ నరేంద్రకి వినతుల రూపంలో విన్నవించుకున్నారు. మున్సిపాలిటీలో బేస్తవారం రెవెన్యూ సదస్సులో భాగంగా వినాయకనగర్, వాసవినగర్, మంగళ స్ట్రీట్ సచివాలయ పరిధిలోని ఏరియా ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో చాలామంది అర్జీల రూపంలో ఎంట్రీ చేసుకొని రసీదు పొంది తాహసిల్దారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది కూడా పాల్గొని సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశారు. అర్జీలు తీసుకొని వచ్చిన వారిని మీడియా పలకరించగా గత ప్రభుత్వంలో అనేక సార్లు అర్జీలు ఇచ్చిన పనులు కాలేదని ఈ నూతన ప్రభుత్వం ఏ మాత్రం చేస్తుందో చూడాలని తెలుపుతూ చదువుకున్న యువకులు భూ సమస్యల పైన అనేక సందేహాలు తెలియజేశారు.

## రెండు పెద్దచెరువుల కింద నీటి సంఘం ఎన్నికలు

**లక్కిరెడ్డిపల్లె,డివంబరు 12 ప్రభాత వార్త**

మండలంలోని పాళెం చిన్నపోతుల ప్రాజెక్టు, అలాగు దిన్నెపాడు పెద్దచెరువుల కింద ఈ నెల 14వ తేదిన శనివారం నీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు మండల ఇరిగేషన్ఏఈ ఎఎస్ కేఎండి మహబూబ్ భాష తెలిపారు. నీటి సంఘం ఎన్నికలు ప్రవాంతంగా నిర్వహించేందులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నీటి సంఘం ఎన్నికలు దిన్నెపాడు పెద్దచెరువు నీటి సంఘం ఎన్నిక పర్వతరెడ్డిగారిపల్లె జడ్పీ హైస్కూల్లో, అలాగే చిన్నపోతుల ప్రాజెక్టు ఎన్నిక చిన్నపోతులపల్లె ప్రాథమిక పాఠశాలలో నీటి సంఘం ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలియజేశార, ఆయా చెరువుల కింద భూములు ఉన్న రైతులు 14వ తేదీన ఎన్నికల్లో పాల్గొని ఓటు ద్వారా సీటి సంఘం ప్రసిడెంటును ఎన్నుకోవాలని ఆయన తెలియ జేశారు.

## ప్రతి ఒక్కరు సుస్థిర ఆర్థికాబివృద్ధికి ఎదిగేటట్లు చూడాలి



**లక్కిరెడ్డిపల్లె:డిశంబరు12,ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి ఒక్కరు సుస్థిర ఆర్థికాభివృద్ధికి ఎదిగేటట్లు చూడాలని డిపిఓ బాలక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు, సచివాలయ సిబ్బందికి లోకలైజేషన్, సస్టైనబుల్ దెవలప్మెంట్పై రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపిఓ భాలక్రిష్ణారెడ్డి ముఖ్య అధిదిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా డిపిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన అన్నారు.ప్రతి ప్రతిఒక్కరు, ఆర్థిక, సామాజిక, రాజకీయం. జీవనవిదాలను మెరుగుపరుస కోవాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రామాలల్లో పేదరికం నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు విద్యనభ్యశించాలి, బాల్యవివాహాలు, అరికట్టాలి,అక్షరాస్యత వలన వ సనిషి జీవనవిధానాలు మెరుగుపరుచుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరు ఆర్థిక, సామాజికంగా ఎదిగినపుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పేదరికం నిర్మూలించాలంటే అక్షరాస్యత శాతం పెంచాలన్నారు. గ్రామ అధికారులు సర్వేల ద్వారా నిరుపేదలను గుర్తించి వారి సుస్థిర ఆర్థికాభావృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రెడ్డెయ్య, ఇన్చార్జీ ఈఓపీఆర్డీ సుదర్శన్రెడ్డి, హిమామ్. జయశ్రీ, నాగమణి, మాల్లికార్జున, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ఆర్టిసి బస్సు

**సుండుపల్లి, డిసెంబర్12,ప్రభాతవార్త:**




మండలంలోని అనుంపల్లి వద్ద రాయచోటి నుండి రాయవరం వైపు వెళుతున్న ఆర్టిసి బస్సు బుధవారం అదుపుతప్పిమట్టిలో కూరుకు పోయింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని డ్రైవర్ తెలియజేసాడు. ఈ ప్రమాదానికి కారణం డబల్ రోడ్డు పనులు ఆగిపోవడమే అని ప్రజలు అనుకొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆగి పోయిన డబల్ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వాహనదారులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని పలువురు తెలుపుతున్నారు.

## స్థానికీఖరణ సుస్థిర అభవృద్ధిపై శిక్షణ



**చిన్నమండెం డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్తు కడప జిల్లా వారి ఆదేశాల మేరకు చిన్నమండెం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభాభవనము నందు స్థానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (లిలీదీబి) పై గురువారం యంపిడిఓ శేకర్ నాయక్ అద్యర్యం లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం రెండు రోజులు మండల స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు శిక్షణా తరగతులకు చిన్నమండెం మండలం కు సంబంధించి అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మరియు అన్ని గ్రామ సచివాలయాల నుంచి సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మాచి రెడ్డిగారిపల్లె రెవిన్యూ సదస్సుకు 72 అర్జీలు

**సుండుపల్లి,డిసెంబర్12, ప్రభాతవార్త:**



రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జయరాముడు తెలిజేశారు. మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి సచివాలయం నందు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ రెవిన్యూ సదసులు వలన తమ సమస్యలు ఇక్కడే పరిస్కరించు కోవచ్చునని తెలిపారు. అదేవిదంగా ఈ సదస్సులో పాల్గొన్న రైతులు తమ సమస్యలను వారికి విన్నవించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న మాట్లాడుతూ రైతులు కార్యాలయాల చుట్టు తిరగకుండ ఇక్కడే సమస్యలు పరిస్కరించు కోవచ్చు అని తెలియజేసారు.గ్రామసభకు 72 అర్జీలు వచ్చాయని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి జయరాముడు, డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, ఆర్ ఐ శ్రీనివాసులు నాయక్, విఆర్ఓ రహమ్మద్ ఖాన్, ఎంపీపీ రాజమ్మ,రెవెన్యూ సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# గంధం మహోత్సవంలో పాల్గొన్న మేడ విజయశేఖర్‌రెడ్డి

**రాజంపేట, డిశంబర్,12, ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని టంగుటూరు గ్రామంలోఅత్యంత జరిగే శ్రీ శ్రీ శ్రీ హజరత్ ఖాదర్ వల్లి దర్గా ఉరుసు మహోత్సవాల్లో గురువారం నిర్వహించిన గంధం మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ నందలూరు మండలంలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నందలూరు, టంగుటూరుల గ్రామాలలో కొన్ని రోజుల పాటు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో ఆనందాన్ని కల్గించే విదంగా ఉరుసు మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. టంగుటూరు గ్రామములో ఇక్కడి ప్రజలు అత్యంత వైభవంగా మూడు నాలుగు రోజుల పాటు జరుపుతారన్నారు. ఈ ఉరుసు మహోత్సవ మును చూసేందుకు మన జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, ప్రాంతాల నుంచి వస్తారన్నారు. ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరిగే ఈ ఉరుసు మహోత్సవాల కోసం ఎదురు చూస్తూ ఉంటారని ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా ఆ నవాయితే కాకుండా ఎంతో చెప్పుకోదగిన ప్రాచుర్యాన్ని పొందిన ఉత్సవంగా చెప్ప వచ్చు నని ఆయనకొనియాడారు. ఈయనకు ముందుగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువా కప్పి ముస్లింల టోపి పెట్టి సన్మానం చేశారు.అదే విధంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్ టంగుటూరు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షర్మిల. తెదేపా పార్టీ సీనియర్ నాయకుడు గుజ్జల ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు పాల్గొని ఆయనకు మేళతాళాలు మంగళ వాయిద్యాలు బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు.దర్గా కమిటీ మెంబర్లు శాలువాతో సత్కరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మేడా విజయ శేఖర్ రెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్.టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, మదన్ మోహన పురం సర్పంచ్ చుక్కయానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, టంగుటూరు కొండయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు చుక్క కొండయ్య, ఎల్లమ్మరాజు పల్లి శ్రీనివాసుల రెడ్డి, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, అంబేద్కర్ పాఠశాల చైర్మన్ ఇరువురి మురళి,తోట కృష్ణయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



**గాలివీడు, డిసెంబర్ 12(ప్రభాతవార్త):**

విపత్తుల నిర్వహణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ భాగ్యలతో పేర్కొన్నారు. గురువారం స్థానిక వెలిగల్లు జలాశయంలో ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో విపత్తుల సన్నద్ధ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులు, అధికారులు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు, అధిక గాలులు, తుఫాన్లు వంటి విపత్కర పరిస్థితుల వలన జలాశయంలో నీటిమట్టం పెరగడం, తీరం వెంబడి తుఫాను ప్రభావంతో విపత్తులు ఎదురైనప్పుడు ఎలా ఎదుర్కోవాలో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వరదల సమయంలో బాధితులకు సహాయ పడటానికి మత్స్య శాఖ, గజ ఈతగాళ్లతో పాటు లైఫ్ జాకెట్లు మరియు నాటు పడవలతో ఎలా రక్షిస్తారో వివరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సీఐ వెంకటకొండారెడ్డి వెలిగల్లు ప్రాజెక్టు అధికారులు ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈఈ భాస్కర్‌బాబు, ఏఈ సాంబశివుడు, వర్క్ ఇన్స్‌పెక్టర్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలామ్స్ విజన్ విజ్ఞాన మేళాపోస్టర్స్

**సంబేపల్లి డిసెంబర్ 12(ప్రభాతవార్త):**



విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, నైపుణ్యాలనీ విజ్ఞానాన్ని వెలికితీసి ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న కలామ్స్ విజన్ 2024 సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో పోస్టర్స్‌ను గురువారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్‌తో కలిసి ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రాజెక్టుల ప్రదర్శన దోహదపడుతుందన్నారు. అనంతరం ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 27 , 28 వ తేదిలలో రెండు రోజులు పాటు రాయచోటి లోని సందీప్ హైస్కూల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ లో తమ ప్రాజెక్టులను ప్రదర్శించే విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 6281453550, 9391932752 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పఠాన్ మహబూబ్ బాషా, రికార్డ్ అసిస్టెంట్ జాకీర్ భాష, నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణమ్మ మృతదేహానికి నివాళులర్పించిన విశ్వనాథరెడ్డి

**కాశినాయన, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



కాశినాయన మండలం మిద్దెల గ్రామానికి చెందిన పెద్ద గురవయ్య భార్య నారాయణమ్మ అనారోగ్య కారణాలవల్ల మృతి చెందారు. కాగా గురువారం వైసీపీ నాయకులు నల్లేరు విశ్వనాథరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో రామ సుబ్బారెడ్డి, రామయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

**రాయలసీమ రీజినల్ హోంగార్డ్ కమాండెంట్ మహేష్ కుమార్**

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 12 ప్రభాతవార్త.**

హోంగార్డులు క్రమశిక్షణతో నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని రాయలసీమ రీజినల్ హోంగార్డ్ కమాండెంట్ ఎం మహేష్ కుమార్ తెలిపారు. గురువారం మదనపల్లి పట్టణం బీటీ కాలేజ్ గ్రౌండ్లో చేపట్టిన హోంగార్డు పరేడ్ను కర్నూలు రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ యం .మహేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు అభినందనీయమని, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి పేరు తీసుకురావాలన్నారు. హోంగార్డుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ధరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. హోంగార్డు అందరూ ఇన్సూరెన్స్ (బీమా) చేసుకోవాలన్నారు. అలాగే సంవత్సరానికి ఒకసారి మెడికల్ చెకప్ చేసుకోవాలన్నారు. హోంగార్డ్స్‌ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. కనుక ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని పలు మెళకువలు సూచించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ డి.ఎస్.పి ప్రసాద్, మదనపల్లి ఇంచార్జ్ రమేష్ పాల్గొన్నారు.



## ఆక్రమాలకు ఆడ్డాగా మారిన తహసిల్దార్ కార్యలయం

**ఒంటిమిట్ట డిసెంబర్ 12 ప్రభాతవార్త:**



మండల తహసిల్దార్ కార్యాలయం ఆక్రమాలకు ఆడ్డాగా మారి ఒదని రాష్ట్ర మాజీ డైరక్టర్ రాజంపేట నియెజకవర్గ టిడిపి సీనియర్‌నాయకుడు కోమరా వెంకటనరసయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎల్లుండి జరగాల్సిన ఆయకట్టు చెరువుల ఎన్నకలకు సంబందించిమండల రెవెన్యూ కార్యలయం ఆక్రమాలకు తెరలేపిందన్నారు. ఇందులో బాగంగా పట్టపగలు తామే నోటిస్ బోర్డులో వేసిన జాబితాను తారుమారు చేస్తూ నేటికి కూడా కొత్తగా వందల సంఖ్యలో ఒటర్లును చేర్పిస్తున్న ఘనత ఆదికారులకు దక్కిందాన్నరు. గంగపేరూరు చెరువుకు సంబందించిన ఎన్నికల జాబితాను ఇప్పటికే ఆదికారులు ప్రకటించి ఆ జాబితా ప్రతులను పోటీ చేస్తున్న ఆభ్యర్దులకు ఇవ్వడం జరిగింది. ఇదే జాబితాను గంగపేరూరు పంచాయితీ కార్యలయంలో కూడా ప్రదర్శించడం జరిగింది. కాగా ఈ రోజు గంగపేరూరు చెందిన నాయకుని కనుసన్నల్లో నడుస్తున్న ఆదికార యంత్రాంగం ఈరోజు ఆనగా 12 వతేదీ కూడా ప్రెష్‌గా తిరిగి మరో వంద ఒట్లను కొత్తగా జాబితాలో ఎక్కి ంచేందుకు గంగ పేరూరు గ్రామ ఆదికారి మండల రెవెన్యూ ఆదికారికిస మర్పించడం జరిగింది. ఈ ఆక్రమాలపై తహసిల్దార్‌ను ప్రశ్నంచగా పాత లిస్టు తోను ఎన్నికలు జరుపుతాము లేండి ఆని చెప్పారన్నారు. ఆదికారుల ఆవినీతి ఆక్రమాలపై విచారించి బాద్యులైన రెవిన్యూ ఆదికారులపై చర్యలుతీసుకోని గం గపేరూరు చెరువు ఎన్నికను వాయిదా వేయవలసిందిగా మంత్రి రామానాయు డు, మరోమంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌కు చర్యల నిమిత్తం ఫిర్యాదు చేశామని తెలిపారు.

## మండల ఆభివృద్ధి కృషి చేయాలి

**ఒంటిమిట్ట డిసెంబర్12 ప్రభాతవార్త:**



మండల ఆభివృద్దికి ప్రతి ఒక్క ఆదికారి, ప్రజాప్రతినిదులు కృషి చేయాలని మండల స్పెషల్ ఆదికారి బ్రహ్మయ్య తెలిపారు. గురువారం స్దానిక ఎంపిడిఓ కార్యలయంలో ఎంపిపి లక్ష్మిదేవి ఆద్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పారిశుద్యంపై ఆదికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆంటు వ్యాదులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య లేకుండా ఆదికారులు చర్యలు తీసుకోవాలన న్నరు. ఆంతకు మందుగా వివిధ శాఖ ఆదికారులు తాము చేసి పలు ఆభివృద్ధి పనులుగురించి వివరించారు. సమావేశానికి ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుయస్ ఆదికారులు రాలేదని ఈ విషయాన్ని పైఆదికారులకు తెలియ పరుస్తామని ఎంపిడిఓ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం మండల ఆదికారులు ప్రసాద్, ఆశోక్‌రెడ్డి, డాక్టర్ శ్వేతా, శివశంకర్‌రెడ్డి, రెడ్డెయ్య, వెంకటసుబ్బయ్య, ఎంపిటిసిలు నారాయణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ రఫీ, సర్పంచ్‌లు లక్ష్మినారాయణరెడ్డి, శివనారాయణ, తోపాటు మండల ఆదికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## సదస్సులను సద్వినియెగం చేసుకోవాలి

**ఒంటిమిట్ట డిసెంబర్12 ప్రభాతవార్త:**



రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియెగం చేసుకోవాలని రాష్ట్ర టిడిపి ఆదికార ప్రతినిది మేడా విజయ శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని రాచగుడిపల్లిలో జరిగిన రెవిన్యూ సదస్సుకు ఆయన విచ్చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. భూ హక్కుభూ రక్ష కార్యక్రమం పేరుతో గత ప్రభుత్వంలో ఆనేక తప్పులు జరిగాయన్నారు. పోలంవున్న ప్రతి రైతుకు ఈ సదస్సులు ఎంతో ఉపయెగ కరమన్నారు.ఆంతకుముందుగా స్దానిక టిడిపి నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బారీ పూలమాలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవణమ్మ, టిడిపి నాయకులుకడప మౌలాలి, చౌదయ్య, రఘురాంరెడ్డి, మదన్‌మెహన్‌రెడ్డి, మండల బిజెపి నాయకులు పాటూరి గంగిరెడ్డి, మండల ఆద్యక్షుడు శివరాజు, నాయకులు ఖాదర్‌బాషా, రహమతుల్లా, నంద్యాల వెంకటేష్, నాగరాజు ఆదికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**



స్థానిక మెయిన్ బజార్ లోని అమ్మవారిశాలలో గురువారం ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో శ్రీ వాసవి విద్యా సంక్షేమనిధి ద్వారా ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య పేద విద్యార్థులకు అందించే ఉపకారవేతనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ తదుపరి రోజులలో కుడా ఆర్యవైశ్య సభ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు దాతల సహకారం అందజేయగలరని కోరారు. ఈ సంవత్సరం ప్రతిభ కనబరిచిన దాదాపు 150 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశామని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమంను మరింత సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు దాతల ద్వారా ఉపకార వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు

**రాయచోటి, డిసెంబర్ 12ప్రభాతవార్త**

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో డిసెంబర్ 13వ తేదీ, శుక్రవారం అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు 13వ తేదీన ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యా జమాన్యాలన్నీ విధిగా పాటించాలని సంయుక్త కలెక్టర్ ప్రకటనలో ఆదేశించారు.

## క్షయవ్యాధి రహిత సమాజానికి పాటుపడాలి

**బద్వేలు రూరల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):**



క్షయవ్యాధి రహిత సమాజానికి ప్రతి ఒక్కరు తమ వంతు పాటుపడాలని డబ్ల్యూహెచ్ఓ కన్సులేట్ డాక్టర్ ప్రశాంత్ అన్నారు. బద్వేల్ తాలూకా యూనిట్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ తాలూకు యూనిట్ నందు క్షయ వ్యాధి అనుమానిత పరీక్షల రేటును పెంచాలని, అదేవిధంగా క్షయ వ్యాధికి సంబంధించినటువంటి మందులు సక్రముగా వాడి, వ్యాధి వ్యాప్తి తీవ్రతను తగ్గించవలసినదిగా వైద్యాధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి ఫీల్డ్ విజిట్ చేశారు. సందర్శనంలో భాగంగా బద్వేల్‌లోని సురేంద్ర నగర్ వీధి నందు క్షయ వ్యాధికి సంబంధించిన మందులు వాడుతున్న వ్యక్తిని అడిగి అతని ఆరోగ్య పరిస్థితులపై సమీక్షించారు. తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం ఇచ్చారు. అనంతరం అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ క్షయ వ్యాధి కేసులకు గళ్ళ పరీక్ష మరియు ఎక్స్ రే తీసుకొని క్షయ వ్యాధి నిర్ధారణమైన వెంటనే తగిన సమయంలో మందులు వాడటం వలన వ్యాధినిఅరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్‌కుమార్, ఎంఓటిసి భారతి, బ్రహ్మానంద రెడ్డి, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను విజయవంతం చేయండి



**చిన్నమండెం డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

జిల్లా అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 27, 28 వ తేదీన రాయచోటిలో సందీప్ హైస్కూల్ నందు నిర్వహించబోయే కలామ్స్ విజన్2024 సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డెన్న, ప్రాజెక్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్ కోరారు. బుధవారం మల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ రూపొందించిన కలాం విజన్ సైంటిఫికల్ ఎక్స్‌పో కరపత్రాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రైవేట్, కార్పొరేట్ గవర్నమెంట్, విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ ప్రాజెక్టులను ప్రదర్శించవచ్చున్నారు. రిజిస్ట్రేషన్ కొరకు 6281453550, 9391932752 నంబర్లకు సంప్రదించవచ్చు అన్నారు. ప్రాజెక్ట్ రూపొందించిన ప్రతి విద్యార్థికి ప్రశంస పత్రం, జ్ఞాపకా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రతి ఒక్క పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వినయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రెడ్డిముని, సుధాకర్, వెంకట రమణ, శ్రీనివాసులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**కడప ఎడ్యుకేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



మీడియాపై దాడి చేసిన సినీ నటుడు మోహన్‌బాబును అరెస్టు చేయాలని పాత్రికేయులకు, మీడియాకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. దేశం అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరునికి న్యాయం జరగాలంటే మీడియా పాత్ర ఎంతో కీలకమని సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న మీడియాపై దాడులు సహించేది లేదన్నారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్తే మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్‌బాబు దాడి చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నగర నాయకుడు ముబారక్ భాషా పాల్గొన్నారు.

## కుందు వరదను బ్రహ్మసాగర్‌కు నీటిని మళ్లించాలి




**బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం మండల కమిటీ 5వ మహాసభల సందర్భంగా జెండాను ఆవిష్కరణ చేసిన సిపిఎం సీనియర్ నాయకులు బోలా శ్రీరాములు, మహాసభలకు హరి, కామ్రేడ్ రవణమ్మ అధ్యక్షత వహించారు. సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మహాసభలలో మాట్లాడుతూ బ్రహ్మసాగర్ తెలుగు గంగలో అంతర్భాగంగా నిర్మాణం ప్రారంభమై నేటికి 39 సంవత్సరాలు కావస్తోందని ఇప్పటికి కూడా బ్రహ్మ సాగర్ చివరి ఆయకట్టు వరకు నీటి తడి పంట కాలవలు పిల్ల కాలువలు పూర్తి చేయలేదని 1000 కోట్లు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. కుందూ నది వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందని రాజోలి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం ద్వారా బ్రహ్మసాగర్‌కు తరలించి మైదుకూరు నియోజకవర్గంలో మూడు మండలాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలని కోరారు. ఈ మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, సిపిఎం మండల నాయకులు ఎస్.గోవింద్, గండి గుర్రయ్య గండి.సునీల్ కుమార్, అజయ్, సుబ్బమ్మ పార్టీ శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నూతన భవనాన్ని పూర్తి చేయాలి

**ఎంపిడిఓకు గ్రామస్థుల ఫిర్యాదు**

**వాల్మీకిపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాల భవనం ఉరుస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని దండువారిపల్లి గ్రామస్థులు గురువారం స్థానిక ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మనోహర రాజు దండువారిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పాఠశాలలోకి వర్షపునీరు చేరుకోవడంతో విద్యార్థులను ఇళ్లకు పంపించేసినట్లు గ్రామస్థులు తెలిపారు. పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం ఆగిపోయిందని, త్వరతిగతిన భవన నిర్మాణం పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపిడిఓ మనోహర రాజు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేంద్రాచారి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ కోసూరి చంద్రమోళి, టిడిపి నాయకులు పివి నారాయణ, మురళి, గంగులప్ప, దండువారిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ఆవిష్కరణ కార్యక్రమం కొరకు బయలుదేరిన 310 మంది ఉద్యోగులు

రాయచోటి డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఈనెల 13న విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొను నిమిత్తం గురువారం మధ్యాహ్నం జిల్లా నుంచి బయలుదేరిన బస్సులను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జెండా ఊపి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మార్గదర్శకమైన స్వర్ణ ఆంధ్ర 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని 13న ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా నుంచి వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు, ఆదర్శ రైతులు 310 మంది ఏడు బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది, రైతులను ఉద్దేశించి జేసి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం యొక్క శాశ్వతమైన అభివృద్ధికి, సుసంపన్నమైన భవిష్యత్తుకు ఈ విప్లవాత్మక స్వర్ణ ఆంధ్ర ప్రణాళిక ఒక దిశా నిర్దేశం చేస్తుందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన నవ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అత్యంత ముఖ్యమైన లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి



ఒక్కరూ భాగస్వాములు కావాలని జేసి పేర్కొన్నారు. అనంతరం బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేకుల షెడ్ల కథ కంచికేనా..?

**ఆర్అండ్‌బీలో దుకాణాలు తెరిచి జోరు పెంచిన ఆక్రమణదారులు**

**సీరియల్‌ను మించి రక్తి కట్టిస్తున్న అధికారుల తీరు**

**నాలుగు రోడ్ల కూడలిని ఆక్రమిస్తేనే దిక్కులేదంటూ ప్రజల ఆగ్రహం**

గాలివీడు, డిసెంబర్ 12(ప్రభాతవార్త):

పట్టణంలోని గేటు నాలుగు రోడ్ల కూడలిలో కోట్ల రూపాయల విలువ చేసే ఆర్అండ్‌బీ స్థలం ఆక్రమణలు కథ కంచికేనా..? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిగో నోటీసులు ఇచ్చాం.. అదిగో ఆక్రమణలు కూల్చేస్తున్నాం.. అంటూ ఊదరగొట్టిన అధికారులు చివరికి ప్రకటనలకే పరిమితం చేసి అబాసుపాలౌతున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తి దర్జాగా ఆక్రమణదారులు ఆరంబదుల్లా తన్నుకుపోతుంటే అధికారులు మీనమేషాలు లెక్కించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..? గాలివీడు పట్టణం నగర నడిబొడ్డున ప్రధాన రహదారిలో గేటు నాలుగు రోడ్ల కూడలి వద్ద సర్వే నెంబర్ 2266లో 1.80 సెంట్ల భూమి అందులో రోడ్డు విస్తరణ కోసం తొలగించిన బస్‌షెల్టర్ జాగా మొత్తం అక్రమార్కుల పాలైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నోటీసులతో సరిపెట్టారు:** గత రెండు మాసాలుగా రెవెన్యూ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు కలిసి తీసుకున్న చర్యలు ఏమిటంటే వారి కార్యాలయాల్లో కూర్చొని నోటీసులు జారీ చేయమని క్రింది స్థాయి సిబ్బందిని ఆదేశించడం తప్ప తీసుకున్న చర్యలు శూన్యం. ఇలా ప్రకటనలతో కాలయాపన చేస్తూ అక్రమార్కుల కొమ్ము కాస్తున్న అధికారుల తీరు పలు విమర్శలకు తావిస్తోంది.



**నాలుగు రోడ్ల కూడలి కనుమరుగు:** ఓ వైపు ఆక్రమణలతో ఆర్ అండ్ బీ స్థలంలో పెద్ద ఎత్తున రేకుల షెడ్లను ఏర్పాటు చేయగా, మరోవైపు చికెన్ సెంటర్లు, తోపుడుబండ్లతో నాలుగు రోడ్ల కూడలి కనుమరుగైంది. మరోవైపు మహాత్మ గాంధీ విగ్రహం కనపడకుండా చుట్టూ చికెన్ సెంటర్లతో ఏర్పాటు చేయ డం వివాదాస్పదంగా మారింది.

**నాడు రేకులషెడ్లు.. నేడు దుకాణాలు..:** గేటు నాలుగు రోడ్ల కూడలి ఆక్రమణలకు అడ్డాగా మారిపోయింది. చాలా కాలంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలను టార్గెట్ చేసుకుని ముందు రేకుల షెడ్లను పెట్టడం, తరువాత అందులో దుకాణాలను ఏర్పాటు చేయడం, తదుపరి కొన్ని రోజుల తరువాత పక్కా గృహాలను నిర్మించుకోవడం పరిపాటిగా మారిపోయింది.

**రేకుల షెడ్లను తొలగిస్తాం - భాగ్యలత, తహసీల్దార్, గాలివీడు:**

ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి 15 రోజుల గడువు ముగిసింది. ప్రస్తుతం రెవెన్యూ సదస్సులు జరుగుతున్నందున రేకులషెడ్లు తొలగింపు కుదరలేదు. త్వరలోనే ఆక్రమణలు తప్పకుండా తొలగిస్తాం.

## విభిన్న ప్రతిభావంతులకు అండగా కూటమి ప్రభుత్వం

**టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు**

రాజంపేట అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులకు అండగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, రాజంపేటలో భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు భరోసా ఇచ్చారు.గురువారం రాజంపేట న్యూ ఆంధ్ర కల్యాణ మండపంలో విభిన్న ప్రతిభావంతులకు ప్రతిభా పురస్కారాల సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగన్‌రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటుందని, వారి పెన్షన్లు కానీ వారి భవిష్యత్తుకు పూర్తి భరోసా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తారన్నారు. ఆయన సైనికులుగా తాము కూడా ఎల్లప్పుడూ రాజంపేట పార్లమెంటు స్థాయిలో అసెంబ్లీలో స్థాయిలో విభిన్న ప్రతిభావంతులకు తోడుగా నిలుస్తామని తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అని,ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే భారీగా పెన్షన్లు పెంచి వారికి భరోసా కల్పించామని అన్నారు. మిగిలిన సమస్యలను కూడా రాష్ట్రస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్నమయ్య సేవా పురస్కార్ విభిన్న ప్రతిభావంతుల సంఘం వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారందరినీ గుర్తించి వారికి అన్నమయ్య సేవ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ వైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదు అన్నారు. సమాజంలో ఇతరులకు ఏ విధంగా తీసిపోకుండా తమ వంతు బాధ్యతగా ఇతరులకు కూడా సేవ చేయడం నిజంగా వీరందరికీ రెండు చేతులెత్తి నమస్కరించాలన్నారు. తమ వంతుగా సమాజ సేవ చేస్తున్న వారందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి వారందరినీ గుర్తించి సేవా పురస్కారం ఇవ్వడం చాలా గొ



ప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమం విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు సుబ్బ నర్సా రెడ్డి, అబ్దుల్ ఖాదర్ తమ భుజాల మీద వేసుకొని కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించినందుకు కొనియాడారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు సంఘ సభ్యులు రాష్ట్రంలో పది జిల్లాల నుంచి వచ్చిన అవార్డు గ్రహీతలు ఇతర నాయకులు పాల్గొన్నారు అనంతరం క్రీడల్లో రాణించిన వివిధ ప్రతిభావంతులను ఆయన ఘనంగా సన్మానించారు.అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారిని విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం వారు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,బిజెపి జనసేన పార్టీలో ముఖ్య నాయకులు, విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో సత్వర పరిష్కారం



కాశినాయన, డిసెంబర్ 12 ప్రభాత వార్త

రెవిన్యూ సదస్సులతో భూ సంబంధ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని మండల తహసీల్దార్ వెంకటసుబ్బయ్య తెలిపారు. గురువారం వరికుంట్లలో రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి పలు రకాల వినతులు వచ్చాయన్నారు. భూ సమస్యలు, ఆన్ లైన్ పట్టాదారు పాసుపుస్తకాలు, రైతులు పోలంకు వెళ్ళుటకు రహదారి, స్మశానంకు దారి, పలు రకాల వినతులు ప్రజల నుంచి వచ్చాయని మండల తహసీల్దార్ వెంకట సుబ్బయ్య తెలిపారు. గ్రామ సభలలో వచ్చే వినతుల పరిష్కారానికి చర్యలు చేపడుతామని మండల డిప్యూటీ తహసీల్దార్ రవి శంకర్ తెలిపారు.

**శ్మాశాన వాటికకు వెళ్లేందుకు దారిని చూపండి**

గ్రామంలో సుమారు 120 కుటుంబాలు మాదిగ కులస్తుల ము ఉన్నాము అని తమకు గతంలో రెవిన్యూ అధికారులు సర్వే నెంబర్ 81 లో 90 సెంట్లు భూమిని అధికారులు శ్మశానం కు వినియోగించుకోవాలని సూచించారు. కానీ శ్మశానం కు వెళ్ళుటకు దారి లేక తమంత దహన కార్యక్రమాలు జరుపుటకు ఇబ్బందులు పడుతున్నామని, తమకు దారిని చూపించలని, తదితర గ్రామ సమస్యలు ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల పౌర సరఫాల అధికారి అమర్ నాథ్ రెడ్డి, గ్రామ రెవిన్యూ అధికారి జాన్సెన్, చంద్ర రెడ్డి, గ్రామ రెవిన్యూ సర్వేయర్ స్వరూప్ గ్రామ టిడిపి నాయకులు కొండ ఈశ్వర్ రెడ్డి బీజీపీ నాయకులు, నారాయణ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్జీలకు 45 రోజుల్లో పరిష్కారం

పీలేరు, డిసెంబరు 12 ప్రభాతవార్త:



రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు 45 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని తహశీల్దారు భీమేశ్వరరావు అన్నారు. గురువారం పీలేరు మండలంలోని బోడుమల్లు వారిపల్లె గ్రామసచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మ్యుటేషన్, ఇళ్లకోసం, పెన్షన్లు తదితర అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమా, నోడల్ అధికారి , సర్వేయర్ కిరణ్మయి పాల్గొన్నారు.

### ఈ నెలాఖరులోగా గృహ నిర్మాణానికి

# దరఖాస్తు చేసుకోండి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వారందరూ ఈ నెల 30వ తేదీలోపు ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గురువారం తెలిపారు. ఇప్పటివరకు పాత వార్డుల ప్రకారం 356 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారు ఆయా వార్డు సచివాలయాల పరిధిలో గాని లేదా పీఎం ఏ వై ఎంఐఎస్ 2 ద్వారా సొంతంగా ఆన్లైన్లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రజలందరికీ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమం నందు లేఔట్ లలో ఇంటి స్థలం వచ్చి ఇల్లు మంజూరు కానీ వారు ఇందుకు అర్హులన్నారు. గతంలో లబ్దిదారులై వుండకూడదన్నారు. దరఖాస్తుదారులు రేషన్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు వివరాల పాస్ పుస్తకం,కులం, ఉప కులం తదితర వివరాలతో సంబంధిత సచివాలయాలలో సంప్రదించాలని పేర్కొన్నారు .

**శిథిలావస్థకు చేరిన నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించండి ;**

పురపాలక సంఘం లోని పారిశుధ్య పనులను మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి పర్యవేక్షించారు. ఇందులో భాగంగా అబ్బరాతి వీధిలో శిథిలావస్థకు చేరిన ఇంటికి నోటీసులు ఇవ్వగా ఈ రోజు స్వచ్ఛందంగా వారే తొలగించుకోవడం జరిగింది.అన్నీ వార్డ్ లలో శిథిలావస్థకు చేరిన భవనాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు .ఇందుకు సచివాలయం సిబ్బంది కూడా ప్రతి రోజు వార్డ్ లలో తిరిగి ఎక్కడైనా శిథిలావస్థకు చేరిన భవనాలు వుంటే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తొలగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇది వరకే నోటీసులు కూడా తీసుకొని స్పందించకపోయిన వారిపైన పోలీసు, రెవెన్యూ డిపార్ట్మెంట్ సహకారముతో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## 14న నీటి సంఘాలు ఎన్నికలు

పీలేరు,డిసెంబర్ 12 ప్రభాతవార్త

పీలేరు మండల పరిధిలోని గూడరేవుపల్లె పంచాయతీ సూరప్పచెరువు (211మంది), పీలేరు పంచాయతీ అయ్యప్పనాయుని చెరువు(371 మంది), దొడ్డిపల్లె పంచాయతీ చింతలచెరువు(270 మంది)లకు సంబంధించి నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తహశీల్దారు భీమేశ్వరరావు గురువారం తెలిపారు. అయ్యప్పనాయుని చెరువుకు సంబంధించి కోటపల్లె జడ్పీబారుల హైస్కూల్, గూడరేవుపల్లె స్థానిక జడ్పీ హస్కూల్, దొడ్డిపల్లెకు గ్రామ సచివాలయంలో ఈఎన్నికలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## వైద్యుల సీల్డ్‌కవర్ కమీషన్లపై ఎమ్మెల్యే సీరియస్

**ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్**



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

ప్రైవేటు స్కానింగ్ సెంటర్ల నుంచి కమీషన్లు తీసుకుంటున్న వైద్యులతీరుపై మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌భాష, సబ్‌కలెక్టర్ మేఘసరూప్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే షాజహాన్‌భాష, సబ్‌కలెక్టర్ మేఘసరూప్‌లు ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చికిత్సల కోసం వచ్చే పేద రోగులకు అవసరం లేకున్నా ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు రేఫర్ చేస్తూ, వారి వద్ద నుంచి కొందరూ వైద్యులు కమీషన్లు దండుకోవటం క్షమించరాని నేరం అన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన చికిత్సలు అందించాల్సిన బాధ్యత వైద్యులపై వుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. అలాగే జనన ధృవపత్రాల కోసం ఆసుపత్రికి వచ్చేవారిని నెలల పాటు ఆసుపత్రి చుట్టూ తిప్పకోవటం తగదన్నారు. అవసరమైతే మరో సిబ్బందిని నియమించి ఎప్పటికి అప్పడూ జనన ధృవపత్రాలు అందజేయాలన్నారు. అనంతరం ఆసుపత్రి వార్డులో తనిఖీ చేసి రోగుల ద్వారా వైద్యసేవలను అడిగితెలుసుకున్నారు. వారి వెంట మెడికల్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ గాయిత్రీ, వైద్యులు, సిబ్బంది వున్నారు.

## రాష్ట్రస్థాయి భగవద్గీత పఠన పోటీల్లో శ్రీ రాజీవ్ హై స్కూల్ విద్యార్థికి ప్రథమ బహుమతి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:



స్థానిక గురవయ్య తోట వీధిలోని శ్రీరాజీవ్ హైస్కూల్ విద్యార్థిని 4వ తరగతి విద్యార్థి త్రిషిత శివ దర్శనానంద సరస్వతి మాతాజీ ఆధ్వర్యంలో భగవద్గీత మొదటి అధ్యాయం అర్జున విషాద యోగ: పఠన పోటీలు డిసెంబర్ 11 తేదీన రాష్ట్రవ్యాప్తంగా వేల మంది విద్యార్థులకు ఏ,బి,సి,డి నాలుగు గ్రూపులుగా విభజించి నిర్వహించిన పోటీల్లో పాఠశాల ప్రథమ స్థానము మరియు జోనల్ స్థాయి ప్రథమ స్థానము తర్వాత రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీ రాజీవ్ హై స్కూల్ విద్యార్థి త్రిషితకు రాష్ట్రస్థాయి ప్రథమ స్థానము పొందడం రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం విద్యార్థికి శివ దర్శనానంత స్పిరిచ్యువల్ ట్రస్ట్ ప్రొద్దుటూరు వారు పదివేల రూపాయల క్యాష్ ప్రైజ్, మరియు మెడల్ మాతాజీ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ముక్కమల్ల సుధాకర్, చైర్మన్ అనుమల వెంకట రాజేష్, హెడ్మాస్టర్ టెస్సి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ పోటీల్లో పాల్గొన్న 38 మంది విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

ప్రొద్దుటూరు , డిసెంబర్ 12, ప్రభాతవార్త :



స్థానిక పెన్నానది తీరంలో ఉన్న అయ్యప్ప స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 1వ తేదీ ఆదివారం జరిగిన లక్ష్యార్చన మహోత్సవంలో భాగంగా గురువారం ప్రొద్దుటూరు పురవీధులలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం నుండి స్వామి వారి మూలవిరాట్టుకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణ నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా రూపొందించిన హంస వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారిశాల నుండి మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కేరళ డ్రమ్స్ తో దీక్షాదారుల అయ్యప్ప స్వామి నామ సంకీర్తనతో, బాణ సంచా, కేరళ డ్రమ్స్ తో మెయిన్ బజార్, సుందరాచార్యుల వీధి, గాంధీ రోడ్డు మీదుగా శివాలయం వరకు తిరిగి అయ్యప్ప స్వామి ఆలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో స్వామి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి, టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు టంగుటూరు మారుతీ ప్రసాద్, నారాయణ, సతీష్, వాసు, వినోద్, సంతోష్ పాల్గొన్నారు.

### కోడూరులో భారీ వర్షం

## నిండిన చెరువులు పొర్లిన అలుగులు

రైల్వేకోడూరు అర్బన్, డిసెంబర్12, ప్రభాతవార్త:

మండలంలో గురువారం తెల్లవారు జాము నుంచి మొదలైన వర్షం అంచలంచలుగా సాయంత్రానికి భారీ స్థాయికి చేరుకుంది. దీంతో మండలంలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. చెరువులన్నీ నిండి అలుగులు పొర్లుతున్నాయి. పల్లెల్లోని ప్రజలు కూడా ఇంటి నుండి బయటకు రాకుండా నిలిచిపోయే పరిస్థితిలో వర్షంతో వచ్చాయి. జిల్లాలోని రైల్వే కోడూరు మండలంలో అత్యధికంగా వర్షం కురిసింది. పంట పొలాలకు వెళ్లేమార్గాన ఉన్న వాగులు, వంకలు ప్రవహించడంతో రైతులు కూడా పంట పొలాలకు వెళ్లేందుకు భయపడ్డారు. మాధవరంపోడు, సెట్టిగుంట, బిల్లు పాటు పల్లి , యానాది కాలనీలకు చెందిన ప్రజలు వాగులు వంకలు దాటిరాలేని పరిస్థితి. గంగరాజు పాడు, రామయ్య పాలెం గ్రామాలకి ప్రజల సౌకర్యార్థం ఉన్న రహదారులు గత పింగిల్ తుఫాన్ వర్షానికి తెగిపోయాయి. వాటిని మరమ్మతులు చేపట్టేందుకు అటు అధికారులు ఇటు ప్రజా నాయకులు పట్టించుకోక పోవడంతో గురువారం కురిసిన భారీ వర్షానికి ఉన్న రహదారులు కూడా పూర్తిగా తెగిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలకు కూడా బాగా ఇబ్బంది జరిగింది. నిత్యం రెక్కలాడితే గాని డొక్కలు నిండని గిరిజనులు ఉండే ఆ ప్రాంతాలకు దారి మార్గం లేకపోవడంతో వారి పరిస్థితులు అయోమయంగానే తయారైనట్లు తెలుస్తుంది. గతంలో వారం రోజులు పాటు ఎడతెరిపి లేకుండా పెంగిల్ తుఫానుతో ఇళ్ల నుంచి బయటకు రాలేక కూలి పని చేసుకుని జీవనం గడిపే ఆ గిరిజనుల పరిస్థితి వారం రోజులు దయనీయంగా మారింది. రెండు మూడు రోజులు తెరపిచ్చిన వర్షం మళ్లీ గురువారం ప్రారంభం కావడంతో తెగిన రహదారులు మరింతగా తెగి ఉధృతంగా నీరు ప్రవహిస్తున్నాయి. దీంతో ఈ గ్రామాల ప్రజలు పట్టణాలకు వెళ్లేందుకు రాకపోకలు తెగిపోవడంతో వారికి అటు వెళ్లే సంబంధాలు కూడా కట్ అయిపోయాయి. వీరి పట్ల ఏ ప్రభుత్వ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గానిపట్టించుకోలేదు.ప్రమాదపు అంచున ఉన్న లోతట్టు ప్రాంతాల గ్రామీణ ప్రజలకు కూడా అధికారులు ఎలాంటి హెచ్చరికలు గాని సూచికలు గాని చేసినట్టు దాఖలాలు కనబడటం లేదు.



## కన్నులపండువగా అయ్యప్పస్వామి పడిపూజ

వాల్మీకిపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:



పట్టణంలోని కోనేటివీధిలో వెలసిన శ్రీ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమలను ప్రారంభించి, పంచామృతాభిషేకం, కర్పూర హారతి, భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పడి పూజ కార్యక్రమం కన్నులపండువగా సాగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీరాములు, శేఖర, శీన, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెంగల్ తుఫాన్‌తో రైతన్నలు నష్టాలబాట

గుర్రంకొండ, డిశెంబర్ 12, ప్రభాతవార్త



ఫెంగల్ తుఫాను రెండు రోజులుగా కురుస్తుండడంతో కోతల సమయంలో రైతన్నలు నష్టాలబాట పడుతున్నారు. ఈ తుఫాను ప్రభావంతో ఇటు టమోటా రైతులు, వరి పండించిన రైతులకు శాపంగా మారింది. తమిళనాడులో వర్షాలు అధికంగా పడుతుండడంతో మన ప్రాంతం నుండీ తీసుకుపోయిన టమోటాలు అమ్మకపోవడంతో గురువారం గుర్రంకొండలో 30 కిలోల బాక్సు రూ. 200ల నుండీ రూ. 350ల వరకూ మాత్రమే అమ్ముతున్నారు. దీంతో రైతులకు పెట్టుబడి కూడా వస్తుందనేది నమ్మకం లేకుండా పోతోంది. అక్కడ రూ. 100లు తగ్గిస్తే ఇక్కడమార్కెట్‌లలో రూ. 200లు తగ్గిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు నష్టాల బాట పడుతున్నారు. ఇంతకు ముందు వారం రోజులుగా తుఫాను ప్రభావం చూపింది. అది తేరుకోగానే మరో తుఫానుతోవర్షం పడుతుండడంతో వరి వేసిన రైతులు కూడా నేలకొరిగిపోయినట్లు రైతులు తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ




అట్లూరు డిసెంబర్ 12 ప్రభాత వార్త :

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రేడ్ 4 సచివాలయం సిబ్బందికి, ఇంచార్జ్ ఎంపీడీవో భాస్కర్ బాబు స్థానిక మండల శ్రీ శక్తి భవన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నేటి నుండి రేపు 13వ తేదీ వరకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అను అంశాలపై మండల స్థాయిలో నిర్వహించిన శిక్షణలో భాగంగా అట్లూరు మండలంలోనీ వివిధ మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అవశ్యకత గురించి మాట్లాడుతూ పేదరికం లేని మెరుగైన జీవనోపాధి కలిగిన ఆరోగ్యవంతమైన గ్రామాలుగా ఉండాలన్నారు. సమృద్ధిగా మంచినీరు, పచ్చదనం, పరిశుభ్రత, స్వయం సమృద్ధిగా మౌలిక న్యాయం, సుపరిపాలన కలిగిన మహిళ స్నేహ పూర్వక వాతావరణం కలిగి ఉండాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామం ప్రస్తుత ప్రజల అవసరాలు తీర్చడం తో పాటు భవిష్యత్తు తరాల వారికి వనరులను మిగులుస్తూ వనరుల సద్వినియం చేసుకోవాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా గ్రామాలు అభివృద్ధి చెందడానికి సంవత్సరం నాటికి ఐక్యరాజ్యసమితి, భారత ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు ఈ శిక్షణ లు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు సుబ్బ లక్ష్మమ్మ, ఎంఈఓ విలియం రాజు, ఎంఈఓ 2 ఖాదర్ వలీ వివిధ శాఖ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై సర్పంచులకు శిక్షణ



బద్వేలు రూరల్, డిసెంబర్ 12, ప్రభాత వార్త

స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పైన ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు ఎంపీడీవో మల్లేశ్వరి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రొజెక్టర్ ద్వారా పాల్గొన్న వారందరికీ పి పి టి వేసి క్షుణ్ణంగా వివరిస్తూ ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఆధారం చేసుకుని మన బద్వేలు మండలంలోని 10 గ్రామపంచాయతీలకు ప్రతి సంవత్సరం ఒక్కొక్క నేపథ్యం పై సుదీర్ఘ చర్చలు, పరిశోధనలు జరిపి ఆ యొక్క నేపథ్యం పూర్తిస్థాయిలో అమలు చేయడానికి చిన్న చిన్న లక్ష్యాల ద్వారానే సాధ్యమని సూచించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఆధారం చేసుకుని మన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో కావలసిన సూక్ష్మ లక్ష్యాలు ఏర్పరచుకోవాలని, ప్రజలకు కూడా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేదించడానికి గల అవగాహనను మన మందరం కల్పించాలని తెలిపారు. ఇందులో సర్పంచులు సచివాలయ సిబ్బంది ఎంపీపీ జడ్పిటిసిలు పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్ బంగారు ఆభరణాలు రికవరీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

దొంగను అరెస్ట్ చేసి బంగారు ఆభరణాలు రికవరీ చేశామని రూరల్ సిఐ బాలమద్దిలేటి తెలిపారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ మండలంలోని నంగనూరు పల్లి గ్రామానికి చెందిన బైరగాని మునయ్య గత నెల 9వ తేదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో గురువారం ప్రొద్దుటూరు మండలం, సినిహబ్ క్రాస్, ప్రొద్దుటూరు మైదుకూరు రోడ్డు నందు ప్రొద్దుటూరు రూరల్ యస్. ఐ యం. మహమ్మద్ రఫీ మరియు ప్రొద్దుటూరు రూరల్ సిబ్బంది ఈ కేసులో ముద్దాయి అయిన వేముల మండలం రాచకుంటపల్లికి చెందిన మరక వినోద్ ను అదుపులోకి తీసుకుని, అతని నుండి సుమారు 60.00 గ్రాముల ఒక బంగారు చైన్, 36 గ్రాముల ఒక బంగారు హారం, సుమారు 32 గ్రాముల రెండు కంకణాలు, సుమారు 6.700 గ్రాములు ఒక గోల్డ్ రింగ్, సుమారు 14,700 గ్రాముల రెండు జతల చెవి కమ్మలు, సుమారు 5.860 గ్రాముల ఒక జత మాటీలు మొత్తం సుమారు 15.500 గ్రాములుగా వుండి వాటి విలువ సుమారు 4,60,000/ విలువైన ఆభరణాలు రికవరీ చేశామని వివరించారు. ముద్దాయిని కోర్టు కు హాజరు పరుస్తామని తెలిపారు.

